

వేదాంగాలు

జ్యోతిష్యం

వ్యవసాయ ముహూర్త దర్పణము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 9000000005133

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ ర స్తు

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

వ్యవసాయ వ్యాఖ్యార్థదర్పణము

వ్యవసాయ సామెతలు 601

గ్రంథ సంధాత

నేదునూరి గంగాధరము

ప్రకాశకులు:

సి. వి. కృష్ణా బుక్‌డిపో,

19/99. అప్పుకోస్ కోవిల్ వీధి,

వాల్‌టాక్సు రోడ్డు పోస్టు, మదరాసు. 1.

దీనివెల] **1956** **[1-0-0**

శ్రీ ర స్తు

విషయసూచిక

—:*:—

వి ష య సూ చి క

స ం పూ ర్ణ ము

పండితాభిప్రాయము

శ్రీ నేమనూరి గంగాధరము గారిచే వ్రాయబడిన యీ వ్యవసాయ ముహూర్తదర్పణమను గ్రంథరాజమును నేను సంపూర్ణముగా చదివి చాలా సంతోషము పొందితిని. యీ గ్రంథమందు రైతులకు వ్యవసాయమునకు ముఖ్యముగా పనికివచ్చు విషయము ఏ కాలమందు ఏకర్మను చేసినవారికి అనుకూల ఫలదాయకమై బహుద్రవ్యలాభాదులను పశువృక్ష సస్యాదులకు సమృద్ధిగలిగి సుఖములభించునో అట్టి కాలములను వ్యవసాయావసర ప్రతి ముఖ్యకార్యమునకు శుభకాల ముహూర్తాదులను వివరించి వ్రాసియున్నారు. యీగ్రంథము వ్యవసాయమునకుపయోగించుటలో అమోఘమై వ్యవసాయదారులను సుఖసంపదలతో నెల్లప్పుడు సుఖవంతులనుగా చేయుననుట అతిశయోక్తిగాదు.

ఇందులో నుదహరించిన ప్రకారము పశువులను కట్టుటకు హాలకర్మకు బీజావాపనమునకు యీ మొదలగు అనేక విషయములకు హితమును చేకూర్చు కాలముల నుదహరించి జనులను ధనధాన్యములతో సుభిక్షవంతులనుచేయు యీగ్రంథమును రచించిన శ్రీ గంగాధరము గారు వ్యవసాయదారులకు వ్యవసాయఫల మనుభవించు సర్వజనానీకమునకు అభినందనీయులై యున్నారు. ఈ గ్రంథము ప్రస్తుతములోని పండితు లెవ్వరున్ను యింత విమర్శించి వ్రాసియుండలేదు. ఈగ్రంథము ప్రజలందరిచేత మన్నింపబడునని విశ్వసించుచున్నాను.

ఇట్లు

"దైవజ్ఞ"

మధుర కృష్ణమూర్తిశాస్త్రి

మనవి మాటలు

శాస్త్రాభిమానులకు వందనములు.

ఆప్తులారా!

భూగోళమునందలి యితరదేశములకంటెను, మన భరతఖండమునందు ప్రాచీన మహర్షులు పలువిధ విషయములను గురించి విపులముగా నిషిద్ధ శాస్త్రములను రచియించియున్నారు. యీ శాస్త్రములు రానురాను లఘు రూపములు దాల్చినవి.

కొన్ని శాస్త్రములు చాలవరకు మరుగుపడినవి. మిగిలినవియైనను విద్వజ్జనుల కందుబాటులో నున్నవే కాని; మామూలు ప్రజానీకమున కందుబాటులో లేవు.

ప్రపంచమునకు జీవనాధారమైనది వ్యవసాయము. ఇట్టి పవిత్ర వంతమగు యీకృషికి మంచి పద్ధతులను నిర్ణయించుచు ప్రాచీనులు కొన్ని సూక్తులను రచియించిరి. అయ్యవి వివిధగ్రంథాంతర్భాగములై యున్నవే కాని, ప్రత్యేకించి లేవు.

“లోకమునకు వెన్నెముక యనదగిన రైతునకు యీసూక్తులావశ్యకములే కదా? యిట్టి ఋషిప్రోక్తములను, ఏర్చికూర్చి రైతులోకమున కందుబాటుచేయుము” అని నన్ను ప్రోత్సహించిన శ్రీ యస్. అప్పలస్వామిగారు ధన్యులు.

నేను నాశక్త్యానుసారము యీవ్యవసాయ ముహూర్తదర్పణమును దీని కనుబంధముగా వ్యవసాయ సామెతలను యీగ్రంథరూపముగా రచియించియున్నాను. అనుకరణ గ్రంథకారుల అభూయిత్యములను జూచి కొన్ని మూలశ్లోకములను పేర్కొనలేదు.

ఇందలి నాభిప్రాయ ప్రమాదములను విజ్ఞులు తెలియపర్చినచో ద్వితీయ ముద్రణమునందు, సవరించుకొనగలనని యిందుమూలముగా వందనము లాచరించుచున్నాఁడను.

విద్వజ్జన విధేయుఁడు

నేదునూరి గంగాధరం

27 నక్షత్రముల స్వభావ సారిణి

సంఖ్య	నామనక్షత్ర సంజ్ఞలు 1 2 3 4	నక్షత్రము	స్వభావము	గణము	యోని
1	చూ చే చో లా	అశ్విని	క్షిప్ర	దేవ	అశ్వము
2	లీ లూ లే లో	భరణి	ఉగ్ర	మానుష	గజము
3	అ ఈ ఉ ఏ	కృత్తిక	మిశ్ర	రాక్షస	మేషము
4	ఓ వా వీ వూ	రోహిణి	స్థిర	మానుష	సర్పము
5	వే వో కా కి	మృగశిర	మృదు	దేవ	సర్పము
6	కూ ఖ జ చ్ఛా	ఆరుద్ర	దారుణ	మానుష	శ్వానము
7	కే కో హా హి	పునర్వసు	చర	దేవ	మార్జాలము
8	హూ హే హో డా	పుష్యమి	క్షిప్ర	దేవ	మేషము
9	డీ డూ డే డో	ఆశ్లేష	దారుణ	రాక్షస	మార్జాలము
10	మా మీ మూ మే	మఖ	ఉగ్ర	రాక్షస	మూషకము
11	మో టా టీ టూ	పుబ్బ	ఉగ్ర	మానుష	మూషకము
12	టే టో పా పి	ఉత్తర	స్థిర	మానుష	గోవు
13	పూ షం ణా ఠా	హస్త	క్షిప్ర	దేవ	మహిషము
14	పే పో రా రీ	చిత్త	మృదు	రాక్షస	వ్యాఘ్రము
15	రూ రే రో తా	స్వాతి	చర	దేవ	మహిషము
16	తీ తూ తే తో	విశాఖ	మిశ్ర	రాక్షస	వ్యాఘ్రము
17	నా నీ నూ నే	అనూరాధ	మృదు	దేవ	మృగము
18	నో యా యీ యూ	జ్యేష్ఠ	దారుణ	రాక్షస	మృగము
19	యే యో బా బీ	మూల	దారుణ	రాక్షస	శ్వానము
20	బూ ధా భా ఢా	పూ॥షా॥	ఉగ్ర	మానుష	మర్కటము
21	బే బో జా జి	ఉ॥షా॥	స్థిర	మానుష	నకులము
22	జూ జే జో ఖా	శ్రవణం	చర	దేవ	మర్కటము
23	గా గీ గూ గే	ధనిష్ఠ	చర	రాక్షస	సింహము
24	గో సా సీ సూ	శతభిషం	చర	రాక్షస	అశ్వము
25	సే సో దా దీ	పూ॥భా॥	ఉగ్ర	మానుష	సింహము
26	దు శ్యం ఝ థ	ఉ॥భా॥	స్థిర	మానుష	గోవు
27	దే దో చా చి	రేవతి	మృదు	దేవ	గజము

సంయుక్త నామనక్షత్రములు

కృష్ణుడనుపేరు మృగశిర 3 వ పాదము, హృష్ణుడు స్వాతి 1 వ పాదము, శ్రీధరుడు చిత్త 4 వ పాదము. క్షేత్రపాలుడు హస్త 2 వ పాదము, జ్ఞానుడు ఆరుద్ర 3 వ పాదము, భీముడు మూల 3 వ పాదము, క్షేమము పునర్వసు 1 వ పాదము, ఫణి ఉత్తర 1 వ పాదము, ద్రోణ ద్రౌపది స్వాతి 3 వ పాదము, యల్లన, గోరోచన, యగ్ని, వరుసగా మూల 1, 2, 3, 4 వ పాదములు.

న క్ష త్ర పా ద రా సు లు

ప్రతినక్షత్రము 4 పాదములుగల్గి యుండును. అట్టి పాదములు తొమ్మిదయినచో ఒక రాశియగును. 27 నక్షత్రములు 108 పాదములు 12 రాసులు అగును.

అశ్విని	4		మృగశిర	2		మఖ	4	
భరణి	4	1 మేషం	ఆరుద్ర	4	3 మిధునం	పుబ్బ	4	5 సింహం
కృత్తిక	1		పునర్వసు	3		ఉత్తర	1	
కృత్తిక	3		పునర్వసు	1		ఉత్తర	3	
రోహిణి	4	2 వృషభం	పుష్యమి	4	4 కర్కాటకం	హస్త	4	6 కన్య
మృగశిర	2		ఆశ్లేష	4		చిత్త	2	
చిత్త	2		మూల	4		ధనిష్ఠ	2	
స్వాతి	4	7 తుల	పూ॥ షా॥	4	9 ధనస్సు	శతభిషం	4	11 కుంభం
విశాఖ	3		ఉ॥ షా॥	1		పూ॥ భా॥	3	
విశాఖ	1		ఉ॥ షా॥	3		పూ॥ భా॥	1	
అనూరాధ	4	8 వృశ్చికం	శ్రవణం	4	10 మకరం	ఉ॥ భా॥	4	12 మీనం
జ్యేష్ఠ	4		ధనిష్ఠ	2		రేవతి	4	

పుట్టిన నక్షత్రములను జనన నక్షత్రములనియు, పేరు మొదటి అక్షర నక్షత్రములను నామనక్షత్రములనియు, సూర్యసంచార నక్షత్ర ములను కార్తులనియు, చంద్రసంచార నక్షత్రములను నిత్యనక్షత్రము లనియు చెప్పుదురు.

12 రాసుల స్వభావసారిణి

సంఖ్య	రాశి పేరు	స్వభావము	ఆధిపత్య గ్రహములు
1	మేషము	చరము	కుజుడు
2	వృషభము	స్థిరము	శుక్రుడు
3	మిథునము	ద్విస్వభావము	బుధుడు
4	కర్కాటకము	చరము	చంద్రుడు
5	సింహము	స్థిరము	రవి
6	కన్య	ద్విస్వభావము	బుధుడు
7	తుల	చరము	శుక్రుడు
8	వృశ్చిక	స్థిరము	కుజుడు
9	ధనస్సు	ద్విస్వభావము	గురుడు
10	మకరము	చరము	శని
11	కుంభము	స్థిరము	శని
12	మీనము	ద్విస్వభావము	గురుడు

9 గ్రహముల స్వభావసారిణి

సంఖ్య	గ్రహము పేరు	స్వక్షేత్రము	మూలత్రికోణములు	శత్రులు	మిత్రులు	సఖులు
1	సూర్యుఁడు	సింహము	సింహము	శనిశుక్రులు	చంద్రకుజగురు	బుధ
2	చంద్రుఁడు	కర్కాటకం	వృషభము		రవిబుధ	కుజశుక్రగురుశని
3	బుధుడు	కన్యమిధునములు	కన్య	చంద్రుడు	శుక్రరవి	కుజగురుశని
4	గురుడు	ధనుర్మీనములు	ధనుస్సు	బుధశుక్ర	రవికుజచంద్రులు	శని
5	కుజుడు	మేషమీనములు	మేషము	బుధ	గురురవిచంద్రులు	శుక్రశని
6	శుక్రుఁడు	వృషభతులలు	తుల	రవిచంద్ర	శనిబుధ	కుజగురు
7	శని	మకరకుంభములు	కుంభము	రవిచంద్రకుజ	శుక్రబుధ	గురు
8	రాహు	కన్య	కర్కాటకము	రవిచంద్రకుజ	శుక్రశని	గురుబుధ
9	కేతువు	మీనము	మకరము	శుక్రశని	రవిచంద్రకుజ	గురుబుధ

తారాబలము

నామనక్షత్రముగాని, లేక జన్మనక్షత్రముగాని, మొదలుకొని, నిత్యనక్షత్రమువరకు గణించి, ఆసంఖ్యను 9 చే భాగింపగా మిగిలిన శేషము తారయనబడును. సున్న వచ్చినచో 9 వ తారగా గ్రహింపవలెను. తారాబల వివర మిాక్రింది చక్రమును చూడుడు.

సంఖ్య	తార నామము	ఫలము	తారాధిపతులు	అధిపతి ఫలములు	వాహనములు	వాహన ఫలములు	దోషఘుడియలు	దోషశాంతికి దానములు
1	జన్మ తార	దేహనాశనము	రవి	తాపము	నెమలి	మనస్తాపము	3వపాదం 5గడియలు	శాకము
2	సంపత్	సంపద	చంద్రుడు	లాభము	అశ్వము	అర్థాగమము	శుభము	,,
3	విపత్	దరిద్రము	రాహు	క్షితి	మేషము	కలహము	1వపాదం 10గడియలు	గుడము
4	క్షేమ	క్షేమము	గురు	ధృతి	గజము	లక్ష్మీప్రాప్తి	శుభము	,,
5	ప్రత్యక్	కార్యనాశనము	కేతు	లయము	వాయసము	కార్యనాశము	4వపాదం 5గడియలు	లవణము
6	సాధన	కార్యసాధనము	చంద్ర బుధ	కీర్తి	జంబుకము	సుఖము	శుభము	,,
7	నైధన	మరణము	శని	హాని	సింహము	రణభయము	2వపాదం 11గడియలు	సతిలకాంచనం
8	మిత్ర	సౌఖ్యసంపత్తులు	శుక్ర	మోదము	గరుడ	సుఖము	శుభము	,,
9	రమమిత్ర	సుఖలాభములు	కుజ	మృత్యువు	హంస	కార్యవికలము	శుభము	,,

హరిహర హిరణ్య గర్భేభ్యోనమః

శ్రీ శారదాంబాయైనమః

అస్మద్గురుబృందపాదార విందాభ్యాం ప్రణుతిః

వ్యవసాయ ముహూర్త దర్పణము

—:*:—

ప్రార్థన

శ్లో॥ రామాద్యాచయ మేదినీమ్,
ధనపతే బీజం బలాల్లాంగలమ్
ప్రేతేశాన్మహిషం తదా స్తి
వృషభం పాలం త్రిశూలం కురు
శక్తానాంత వచాన్నధాన కరణే
గోరక్షణే షణ్ముఖః।
ఖిన్నాహం హరభిక్షయా।
కర కృషిగౌరీవచః పాతునః॥

తా॥ సర్వలోక ప్రదాయినియగు, శ్రీ పార్వతీదేవి ఈశ్వరునిఁ జూచి "నాథా! పరశురాముఁడు భూమినిచ్చును, కుబేరుఁడు విత్తనముల నిచ్చును, బలరాముఁడు నాగలినిచ్చును, నీత్రిశూలము కఱుకోలగా వేయవచ్చును. నీవడిగిన చో యముఁడు దున్నపోతునిచ్చును. దానికి జతచేయుటకు మనయెద్దు పనికివచ్చును. నేను చేనులోనికి యన్నము తెచ్చెదను. కుమారస్వామి పశువులను కాయును. కావున, నాకు సరి వారిలో నవ్వులాటలుగల నీభిక్షాటన వృత్తి మానివేయుము. వెంటనే ప్రయత్నించి వ్యవసాయమును చేయుము." అని భర్తను హెచ్చరించెడి లోకమాతయగు గౌరీదేవి రక్షించునుగాక.

వ్యవసాయ ప్రశంస

వ్యవసాయవృత్తి సర్వదేశములందును, సర్వజనాంగముచేతను, సర్వకాలములందును, సర్వవిధముల సంస్తుతింపఁబడినది. "ధాన్యలక్ష్మితో ధనలక్ష్మి ఓపదు" ఈ సామెత మన తెలుఁగు దేశమున వాడబడుచున్నది.

"తల్లి పెంచగవలయు । ధరణి పెంచగవలయు"

"తల్లి యిచ్చినపాలుకన్న । ధరణి పెంచగవలయి"

ఈ ఆర్యోక్తులు కృషియొక్క ప్రఖ్యాతిని ప్రకటించుచున్నది.

ఇతర వృత్తులకన్న, వ్యవసాయము మిక్కిలి మంచిది.

"కృషితో నాస్తి దుర్భిక్షం । జపతో నాస్తి పాతకమ్"

పై సంస్కృతలోకోక్తి ప్రకారం, కృషివలన కఱువు లుండవు. కఱువులేని దేశమునందు ప్రజలు సుఖజీవనము గడుపుదురు.

సర్వప్రపంచమునకు జీవనాధారమైన యీపవిత్రవృత్తికి శుభాశుభములను ప్రాచీన మహర్షులు రచియించియున్నారు. అట్టి ప్రాచీన రచనలనుండి—వ్యవసాయమునకు కావలసిన ముహూర్తములను—సేకరించి, "వ్యవసాయ ముహూర్తదర్పణము" అను పేర దీనిని—రచియించి యున్నాడను.

(4) 60 సంవత్సరము–వాటిఫలములు (రెట్టమతశాస్త్రము)

1 ప్రభవ—పంటలు తగుమాత్రము పండును. కొఱ్ఱలు, రాగులు, మినుములు సంపూర్ణముగా పండును. వానలు తక్కువ.

2 విభవ—కొలదివర్షము కురియును. వెలిపైరులు ఫలించును. పశువులు క్షేమముగా నుండును.

3 శుక్ల—వానలు సమృద్ధిగా నుండును, పంటలుబాగుగా పండును.

2 బహుళ పక్షము 15 దినములు చీకటిగలది.
పక్షమున 15 తిధులుండును.

తి ధు లు

1 పాడ్యమి 2 విదియ 3 తదియ 4 చవితి 5 పంచమి 6 షష్టి 7 సప్తమి 8 అష్టమి 9 నవమి 10 దశమి 11 ఏకాదశి 12 ద్వాదశి 13 త్రయోదశి 14 చతుర్దశి 15 పూర్ణిమ 30 అమావాస్య

పంచపర్వములు

కృష్ణాష్టమి, చతుర్దశి, పూర్ణిమ, అమావాస్య, సంక్రాంతి

తిధులకు సంజ్ఞలు

1—6—11 నంద తిధులు
2—7—12 భద్ర తిధులు
3—8—13 జయ తిధులు
4—9—14 రిక్త తిధులు
5—19—50 పూర్ణ తిధులు

వారములు విశేషాంశములు

వారములు	రాహు కాలము	గుళిక కాలము	వారశూల	వర్ష కాలము	దుర్మూహూర్తములు
1 ఆదివారము	౨౬¼	౨౨½	పడమర	౧౮	౧౮-౦
2 సోమవారము	౩¾	౨౮¾	తూర్పు	౯	౬-౨౨
2 మంగళవారము	౨౨½	౧౫	ఉత్తరము	౧౨	౮-౨౦
4 బుధవారము	౧౫	౧౧¼	ఉత్తరము	౧౨	౮- ౦
5 లక్ష్మివారము	।౮¾	౭½	దక్షిణము	౨౨	౫-౧౨
6 శుక్రవారము	౧౧¼	౩¾	పడమర	౧౫	౬- ౮
7 శనివారము	౭½	౦	తూర్పు	౯	౨- ౧

వివరము:— ఈ చక్రములో చూపబడిన కాలమునకు పైన 3-4 గడియలు అయాదోష కాలములు వ్యాపించి యుండును. రాహు కాలములో శుభములు, గుళిక కాలములో అశుభములు చేయరాదు.

27 యోగములు

1 విష్కంభము 2 ప్రీతి 3 ఆయుష్మాన్ 4 సౌభాగ్యము 5 శోభనము 6 అతిగండము 7 సుకర్మము 8 ధృతి 9 శూలము 10 గండము 11 వృద్ధి 12 ధృవము 13 వ్యాఘాతము 14 హర్షణము 15 వజ్రము 16 సిద్ధి 17 వ్యతీపాత్ 18 వరియాన్ 19 పరిఘ 20 శివము 21 సిద్ధము 22 సాధ్యము 23 శుభము 24 శుభ్రము 25 బ్రహ్మము 26 ఐంద్రము 27 వైధృతి.

గౌరీ పంచాంగము

ఆదివారము లగాయితు శనివారమువరకు దివారాత్రములు 16 కాలములు కాలము ఒకటికి 1—30 నిమిషములుగా విభజింపబడి నది. మంచి కాలమునందు తాము తలపెట్టిన పనులు నెరవేరును. రాహుకాల. గుళిక కాల, వార దుర్ముహూర్త, వర్జ్యఘడియలు విడిచి పెట్టవలెను.

ఇది గౌరీదేవికి చెప్పబడిన పవిత్రమైన పంచాంగము.

పగటి ముహూర్తములు

భాగములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	ఉద్యోగం	అమృతం	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
2	లాభం	విషం	ఉద్యోగం	అమృ	విషం	జ్వరం	అమృతం
3	విషం	ఉద్యోగం	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
4	అమృతం	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహ	ఉద్యో
5	శుభం	జ్వరం	అమృతం	రోగం	అమృ	లాభం	శుభం
6	ధనం	అమృతం	ఉద్యోగం	శుభం	విషం	శుభం	లాభం
7	ఆదాయం	ఆదాయం	విషం	ధనము	కలహ	ధనం	ధనం
8	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు

1	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృతం	విషం
2	అమృతం	లాభం	ఉద్యోగం	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
3	జ్వరం	ఉద్యోగం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
4	రోగం	ధనం	లాభం	ఉద్యోగం	లాభం	లాభం	అమృత
5	కలహం	రోగం	రోగం	జ్వరం	ఉద్యోగం	శుభం	కలహం
6	లాభం	అమృతం	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
7	ఉద్యోగం	విషం	ఉద్యోగం	ధనం	లాభం	అమృతం	అమృత
8	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యోగం	విషం	లాభం

యజమాని—సేవకు—అచ్చుబాటు

శ్లో॥ ఈశాఖ్యభాది పరిచారిక నామభాతం సంగుణ్యా వేద గుణితం
గిరిభాగ శేషం, అర్ధంత దైవవిపరీత కృతం రుణస్యా
రాజ్ఞోర్ధిన స్తదివ సేవకనామ భాది

(ముహూర్త సుధాసార సంగ్రహము)

తా॥ అధిపతియొక్క నామనక్షత్రము లగాయితు సేవకుని నామనక్షత్రమువరకు లెక్కించి, ఆసంఖ్యను నాల్గుచే గుణించి, దానిని యేడుచే భాగింపఁగా మిగిలిన సంఖ్య ధనమగుచు మఱియు, సేవకుని నామనక్షత్రము లగాయితు యజమాని నామనక్షత్రము వరకు లెక్కించి, ఆసంఖ్యను నాల్గుచే గుణించి, దానిని యేడుచే భాగింపగా మిగిలిన సంఖ్య ఋణమగును ధనము హెచ్చుగానున్న మేలుకలుగును ఋణ హెచ్చుగానున్న లాభము.

అర్వాణము

శ్లో॥ శీర్షేపంచసుఖార్థ లాభన నిశం। త్రిణ్యాసనేర్ధాపహం పంచర్షం।
హృదయేర్ధ ధాన్యమఖిలం దారిద్ర్యమం ఘ్రోశ్చషట్
పృష్టైకం తనునాశనం శుభకరం నాభౌతు చత్వారిచ।
గుహ్యేమరణం తదైక మశుభం లింగేవదంతి క్రమాత్॥

(ముహూర్తసుధాసార సంగ్రహము)

రైతునకు పాలికాపునకును, భూఖామందునకు సేద్యగానికిని, పెట్టుబడిపెట్టేవారికి పుచ్చుకొనేవారికిని, గ్రామమునకు—గ్రామములో నివసింప నెంచినవారికిని ఈ అర్వాణము చూడవచ్చును.

తా॥ నరాకారముగా నొక బొమ్మవ్రాసి, సేవకుని నామనక్షత్రము లగాయితు యజమాని నామనక్షత్రమువరకు యీ క్రింది విధముగా లిఖించి ఫలముల నెఱుంగవలెను. శిరస్సున 5 శుభము, ముఖమున 3 అర్థనాశనము హృదయమున 5 ధనధాన్యలాభము, పాదముల 6 దరిద్రము, పృష్ఠమున 1 మృత్యువు, నాభియందు 4 సంపద, గుహ్యమున 1 మరణము, లింగమున 1 అశుభము—ఈవిధముగా ఫలముల నెఱుంగవలెను.

స్వా మ్యా ర్వ ణ ము

యజమాని నామనక్షత్ర రాశి మొదలు, సేవకుని నామనక్షత్ర రాశివరకు లెక్కించి, 1, 5, అయినచో బంధురక్షకుఁడు, 3, 7, 11 పోషకుడు, 2, 6, 10 ఉపేక్షకుడు, 4, 8, 12 ఘాతకుడు అని తెలియవలయును. (ముహూర్త ఫల సర్వస్వము)

దా సీ చ క్ర ము

స్త్రీ రూపన రాకార చక్రము లిఖించి, దాసీనక్షత్రము మొదలు, యజమాని నక్షత్రమువరకు గణన సేయఁగా శిరమున 3 లాభము, ముఖమున 3 హాని, తరువాత 2 యజమానికి హాని. మెడయందు 5 పుష్టి, హృదయమున 7 హాని యోని 1 తిరస్కారము, పాదముల 3 + 3 యజమానికి ధనలాభము.

సేవకుడు యజమానివద్దకు పోయినపుడు సేవకుని నక్షత్రము మొదలు యజమాని నక్షత్రమువరకును, యజమాని సేవకునివద్దకు

పోయినపుడు యజమాని నక్షత్రము మొదలు సేవకుని నక్షత్రమువరకును లెక్కించి ఫలము చూడవలెను. (ము. ఫ. స.)

ద్రవ్య ప్రయోగమునకు

శ్రవణ, ధనిష్ఠ, శతభిష, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, రేవతి, అశ్విని, పునర్వసు, మృగశిర, పుష్యమి, నక్షత్రములయందు తారాబలము చూచి ద్రవ్యము నిచ్చుట శుభకరము.

(జ్యోతిషరత్నాకరము)

విత్తనములు కట్టుటకు

శ్లో॥ మూలానురాధరేవత్యాం । మఖా స్వాతి త్రియుత్తరా ।
పుష్యవిష్ణు విశాఖాయ । సర్వబీజానవాపయేత్ ॥

(జ్యోతిషఫలగ్రంథం)

తా॥ మూల, అనూరాధ, రేవతి, స్వాతి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పుష్యమి, శ్రవణము, విశాఖ, యీ నక్షత్రములందు విత్తనములు కట్టుట మంచిది.

గింజల రాసి కొలుచుటకు

శ్లో॥ బుధాత్రి భాగాష్టమ భూమిపుత్రే । రవిర్దశం షోడశరాత్రినాథే।
శనైశ్చరం వింశతి భాగహారే। సభాగహారే గురుశుక్రవారమ్॥

తా॥ బుధవారము మూడు భాగములును, మంగళవారము 8 భాగములును, ఆదివారము 10 భాగములును, సోమవారము 16 భాగములును, శనివారము 20 భాగములును, గింజలు రాసిని హరించును. కావున గురు శుక్రవారములందు రాశిని కొలువవలయును.

ఋణము చేయుటకు

శ్లో॥ మృదు పుష్పాశ్వినీచైవ విశాఖ శ్రవణత్రయం
పునర్వసౌచశంసంతి ధనాదీనిధి వర్తనం

ఋణోభ్రామేన స్త్రిష్ణు యాన్న దేయంబుధవాసరే
త్రికోణాష్టమ శుద్ధిస్తే చరలగ్నే శుభేదినే॥

(ముహూర్త సుధాసారసంగ్రహము)

తా॥ స్వాతి, పుష్యమి, అశ్విని, విశాఖ, శ్రవణము, ధనిష్ట, శతభిషము, పునర్వసు ఈనక్షత్రములయందు. రవి, సోమ, గురు, శుక్ర, శనివారములయందు. 5, 8, 9 ఈస్థానములలో పాపగ్రహములు లేని లగ్నములయందు ఋణము చేసినచో త్వరగా తీరిపోవును.

భూమిక్రయ విక్రయములకు

నందపూర్ణతిథులుగల, గురు శుక్రవారములు, మూల, మృగశిర, పుబ్బ, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, ఆశ్లేష, మఖ, రేవతి, విశాఖ, అనూరాధ, పునర్వసు నక్షత్రములంచు భూములను కొనుటయు, అమ్ముటయు శుభకరము.

భూ సం పా ద న

భూసంపాదనకు, 2, 3, 5, 7, 10, 11, 13, 15, తిధులును, ఆది, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారములును, అశ్విని మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయము, హస్త, చిత్త, స్వాతి, మూల, ఆశ్లేష, శ్రవణ, ధనిష్ట, శతభిషము, రేవతి, ఈనక్షత్రములును, వృషభ, మిధున, కన్యా, కర్కాటక, తులా, ధనుర్మీన లగ్నములును, లగ్నమునందు కుజుడు బలయుక్తముగా నున్నపుడును, కేంద్ర, త్రికోణముల కుజుడు, స్వక్షేత్ర, మూలత్రికోణ, ఉచ్చ మిత్ర క్షేత్రములనుండగాను శుభము.

2, 8, 12, స్థానముల కుజుడుండుట అశుభము. తారాబలము చూచుట శ్రేయస్కరము.

(మూ ఫ స)

ఏ రు పూ త కు

శ్లో॥ రేవత్యుత్తర రోహిణీ కరగురౌ ధిష్ణ్యేత్థమూలేందుభిః ।
వాయుర్వ్యాసవ అశ్వినీ భృగుగురౌసౌమ్యేందు వారోదయే।
వృక్షచ్ఛేదన బీజవాపన హాల ప్రారంభ కార్యశ్శుభే।
కన్యా కర్కి మిథునే మీనమకరే సంపూర్ణ ధాత్రేఫలం ॥

ముహూర్తాంశము.

తా॥ రేవతి, ఉత్తర. ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, హస్త, పుష్యమి, మూల, మృగశిర, స్వాతి, జ్యేష్ఠ, అశ్విని, నక్షత్రములందును, గురు, శుక్ర, సోమ, బుధవారములందును, కన్యా, కర్కాటక, మిథున, మీన, మకర, లగ్నములందును, ఏరుపూసిన బాగుగా ఫలించును. ఈ ముహూర్తములందు ఏరువాక, వృక్షచ్ఛేదన, బీజావాపన, కార్యములు శుభప్రదములు.

ప శు ప్ర వే శ ము న కు

శ్లో॥ పూర్వా త్రయో యామ్య కరాది మైత్రే
మఘోరగార్ద్రాశిల దస్రచంద్రే
నందాచ భద్రాహరిచాప యుక్తో
పశుప్రవేశో శుభగోహి మార్గః ॥ (ముహూర్తాంశము)

తా॥ నంద, భద్రతిథులయందును, సింహాధనుర్లగ్నములందును భరణి, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మఖ, ఆశ్లేష, ఆర్ద్ర, అశ్విని, పూర్వత్రయ నక్షత్రములందును, పశువులు పశుశాలలో ప్రవేశించుట శుభకరము.

పశువులను కట్టుటకు

శ్లో॥ పూర్వాభాద్ర పదారుద్రా । మృగమూలజలగ్నయో ।
రవిజీవశివా వారం ప్రశస్తం పశు బంధనమ్ ॥

(ముహూర్తాంశము)

తా॥ ఆది, సోమ, గురువారములందును, ఆర్ద్ర, మృగశిర, మూల, పూర్వాభాద్ర, కృత్తికా నక్షత్రములందును, పశువులను కట్టుట శుభకరము.

మహిషములను కట్టుటకు

శ్లో॥ కాలవ్యాళహరిత్వష్ట్రి స్థిరభేషు శనిర్దినే
అమావాస్యాష్టమీ షష్టి ప్రశస్తం మహిషబంధనమ్॥

(ముహూర్తాంశము)

తా॥ భరణి, ఆశ్లేష, శ్రవణము, చిత్తా నక్షత్రములందును, శనివారమునాడును, అమావాస్య, అష్టమి, షష్టి తిథులయందును మహిషములను కట్టవచ్చును.

పశువులను కొనుటకు వెళ్ళుటకు

పశువులను కొనుటకు ప్రయాణమై వెళ్ళుటకు భరణి, ఆరుద్ర, కృత్తిక, అనూరాధ, మూల, మఖ, స్వాతి, పునర్వసు, చిత్త, మృగశిర, ఈనక్షత్రములును, మంగళ, ఆది, శనివారములును శుభకరములు. (జ్యోతిష రత్నాకరము)

పశువుల క్రయమునకు

శ్లో॥ స్వాతీమూల విశాఖాసు రేవత్యాం। శ్రవణేతథామైత్రే భవారుణం
శ్రేష్ఠం పశుక్రయణముచ్యతే ॥

(ముహూర్త సుధాసారసంగ్రహము)

తా॥ స్వాతి, మూల, విశాఖ, రేవతి, శ్రవణము, జ్యేష్ఠ, ధనిష్ట ఈనక్షత్రములందు పశువులను కొనుట శుభప్రదము.

పశువులను విక్రయించుటకు

శ్లో॥ పూర్వాత్రయ ధనిష్ఠేంద్ర । సౌమ్యపౌష్ణ విశాఖయోః

ఆశ్రేషాయ సుఖాశ్వినస్య । గోయాత్రవిజయంభవేత్॥

(ముహూర్తాంశము)

తా॥ ధనిష్ఠ, జ్యేష్ఠ, మృగశిర, రేవతి, విశాఖ, ఆశ్రేష, మఖ, అశ్విని, పూర్వాత్రయ ఈనక్షత్రములందు పశువులను అమ్మినవారికిని, కొన్నవారికిని శుభకరము.

గోవులకు దాయికట్టుటకు - చల్లస్థంభము పాతుటకు

శ్లో॥ రేవత్యశ్విని పుష్యపూర్వశశిమూల త్రేషు చేజ్యాశుక్రార్తానాం
యదివాసరేషు శుభదం గోపాదబంధం తదా
తద్వారేషు హయాదితీందుగురు చిత్రాంతార్కమైత్రేషు
చెన్మం ధన్యాశ్చక్యతం శుభం శనిగృహే సంస్థాపనం సర్వదా॥

(ముహూర్త సుధాసారసంగ్రహము)

తా॥ రేవతి, అశ్విని, పుష్యమి, పూఫ, మృగశిర, మూల, ఈ నక్షత్రములు, ఆది, గురు, శుక్రవారములు క్రొత్తగా ఆవులకు దాయి కట్టుటకు శుభకరములైనవి.

ఆది, గురు, శుక్రవారములు. అశ్విని, పునర్వసు, మృగశిర, పుష్యమి, రేవతి, హస్త, అనూరాధ, ఈ నక్షత్రములు, మకర, కుంభ లగ్నములు చల్లచేయు స్థంభము పాతుటకు శుభప్రదములైనవి.

పశుశాల నిర్మాణమునకు

శ్లో॥ తిష్యే దేవగురోచ్ఛ వాసరయుతే। గోంశేచ లగ్నేవృషే
తస్మిన్ శైచె న్మృగ చోరబాధ।రహితం గోష్ఠం గవాంసౌఖ్యదం॥

(దైవజ్ఞకర్ణామృతము)

తా॥ గురువారముతో గూడిన పుష్యమి నక్షత్రమునందు వృషభ

లగ్నమందైనను, వృషభాంశయందైనను. పశుశాల నిర్మించినచో మృగ, చోర, బాధలులేక పశువులు సుఖముగా నుండును.

గిత్తలను కొత్తగా నలుపుటకు

శ్లో॥ చేజ్జీవారుణ వారయోర్వ హుణయోగ్యార్కచ్య బ్రహ్మేంద్రయా
మ్యాద్యంత్యాదితిభేషు । నవ్యావృషభస్కంధేషుయుగ్మంఘుకేః ॥
(దైవజ్ఞకర్ణామృతము)

తా॥ అశ్వని, భరణి, రోహిణి. పునర్వసు, హస్త, విశాఖ, జ్యేష్ట, శతభిష, రేవతి ఈనక్షత్రములందు, రవి, గురు వారములందు, గిత్తలను క్రొత్తగా మన్నవచ్చును.

గేదె పోతులను నలుపుటకు

శ్లో॥ కాలత్వష్ట్ర హరిస్థిరాహిషు శనేర్వారేభంచాష్టమీ
రిక్తామానునవంచ యుగ్యఘటనం, పుకమాంహిమస్కంధయోః ॥
(దైవజ్ఞకర్ణామృతము)

తా॥ 8, 4, 9, 14, ఈ తిధులయందును, శనివారమునందును, భరణి, రోహిణి, చిత్త, శ్రవణము, ఉత్తర, ఉత్తరాభాద్ర, ఉత్తరాషాఢ, ఆశ్లేష, ఈనక్షత్రములందును మన్నపోతులకు దుక్కి మప్పుట మంచిది.

క్రొత్తభూమిలో పని ప్రారంభమునకు

అశ్వని, రోహిణి, మఖ, ఉత్తరాత్రయ, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, ధనిష్ట, రేవతి ఈనక్షత్రములందు ఆది, మంగళ, బుధ, శుక్రవారములందు 2, 3, 5, 7, 10, 11 ఈ తిధులయందు క్రొత్తభూమిలో పని ప్రారంభమునకు ప్రశస్తము.

(దైవజ్ఞా దర్శకము)

హాల చక్రము

శ్లో॥ న్యాచ్చక్రం హాలనామకం సమచతుష్కోణం లిఖేచ్చేత్క్రమా
దీశాన్యాం రవిముక్తభాది ఫలిఖేద్ధిష్ణ్యాని దిక్ష్వష్టసు
గంగాగాణాగి మూగురుశ్చ సహితం జ్ఞేయంమహో దిక్షుభం
దద్యాత్పూర్ణఫలం విదిక్షువిఫలం భూమిప్రవేశేకృషౌ ॥

(కాలామృతము)

తా॥ సమచతుష్కోణమగు హాలచక్రమును వ్రాసి దానిలో తత్కాలమున సూర్యుడుండి విడిచిన నక్షత్రము ప్రారంభముగ యీశాన్యము మొదలు యెనిమిది దిక్కులందును క్రమముగా 3, 3, 3, 5, 3, 5, 3, 2, ఈ సంఖ్యల ప్రకారము 27 నక్షత్రములను వ్రాయగా, తూర్పు, దక్షిణ, పశ్చిమ, ఉత్తర దిక్కులందున్న నక్షత్రములందు వ్యవసాయము చేయుటకు, పొలమున ప్రవేశించినచో; సంపూర్ణ ఫలంబులను, ఈశాన్య, ఆగ్నేయ, నైరుతి, వాయువ్య మూలలందున్న నక్షత్రములందు ప్రవేశించినచో నిష్ఫలంబును కలుగును.

తిథి వార నక్షత్రఫలము

శ్లో॥ మైత్రార్కత్రయ రోహిణీ వసుమఖా దస్రోత్తరాంత్యాసురే
ష్వార్యారజ్ఞక వేర్ది నేషు శుభదో మధ్యస్తుచాంద్రేదినే
త్యక్త్వారిక్తదినాదిదగ్ధదివసాన్ దర్శావమా వైధృతి
వ్యాఘాత వ్యతిపాత విష్టిదివసాన్ శేషాః కృషౌశోభనాః॥

తా॥ అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, రోహిణి, ధనిష్ఠా, మఖ, అశ్విని, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, మూల, ఈ 13 నక్షత్రములును, మంగళ, బుధ, గురు, శుక్రవారంబులును, కృషి ప్రారంభమునకు శుభకరములు. సోమవారము మధ్యమము.

రిక్తతిథులును, దగ్ధతిథులును, ప్రతిపత్తును, అమావాస్యయు, పూర్వోక్తమైన, అవమయు (మూఁడు తిథులుగూడిన వారము) వైధృతి, వ్యాఘాత, వ్యతీపాత్, యోగములును భద్రకరిణములు కృషికి పనికి రావు. మిగిలినవి పనికివచ్చును.

విత్తనములు చల్లుటకు బీజఫణి చక్రము

శ్లో॥ బిందునామపి సప్తవింశతి మృజుంసంలిఖ్యబింద్వగ్రతో
రేఖాభిస్తి స్రృభిః పునఃపున రధశ్చోర్ధ్వంచ తన్మూలతః
తస్యాగ్రేతులిఖే ద్వ్రిలోమత ఇహాస్వర్భానుభాద్గణ్యతే
నక్షత్రే మ్వపి నిత్యచక్రచలనా ద్రాహోర్గగత్యాదివా ॥

(కాలామృతము)

తా॥ ఒకవరుస 27 బిందువులనఁగా ం ఇటువంటి చిహ్నములు వ్రాసి, అందు మొదటనున్న మూఁడు బిందువులందు మూఁడు రేఖలను ప్రారంభించి, 4 వ బిందువును విడిచి, ముందువ్రాసియున్న రేఖల 5, 6, 7 బిందువులతో గలిపి, 8 వ బిందువును విడిచి, 9, 10, 10 ఈ బిందువులతో ముందువ్రాసిన రేఖలను గలిపి, 12వ బిందువును విడిచి, 13, 14, 15 ఈబిందువులతో ముందువ్రాసిన రేఖలను గలిపి, 16 వ బిందువును విడిచి, 17, 18, 19 ఈబిందువులతో ముందువ్రాసిన రేఖలను గలిపి, 20 వ బిందువు విడిచి, 21, 22, 23 బిందువులతో ముందువ్రాసిన రేఖలను గలిపి, 24 వ బిందువును విడిచి, 25, 26, 27 బిందువులతో ముందువ్రాసిన రేఖలను గలిపినచో బీజఫలచక్రమగును. చక్రములోని మొదటి బిందువునందు రాహువున్న నక్షత్రము వ్రాసి రవి మొదలు తలక్రిందుగ 27 నక్షత్రములను 27 బిందువులందును వ్రాయవలయును.

చ క్ర ఫ ల ము

శ్లో॥ చక్రంబీజ ఫణింవిలిఖ్య ఫణిభాత్తన్మూర్ధ్నినాశంత్రయం

కంఠే త్రీణ్యపి కజ్జలంచ జఠరే భాని క్రమాద్ద్వాదశ
దద్యుశ్చాన్న సమృద్ధి మత్ర కృషితో నిస్తండులత్వంత్రయం
పుచ్ఛే త్వీతిభయం బహిస్తు మడపి ప్రాగ్బీజసంస్థాపనే॥
(కాలామృతము)

తా॥ బీజావాపనవిషయమై పైప్రకారము వ్రాసిన నక్షత్రములు చక్రశిరమున బొందియున్న 3 ను హాని, కంఠమందున్న 3 ను కృష్ణ ధాన్యమును, కుక్షిలోనున్న 12 ను అన్నసమృద్ధిని తోఁకయందున్న 3 ను తండులలాభమును, మూఁడేసి బిందువులనడుమ విడువబడిన 6 బిందువులలోనున్న నక్షత్రములు పైరులకు మిడుతలు మొదలగు యీతిబాధలును, కలుఁగఁజేయును.

బీజావాపన మంత్రవిధి

శ్లో॥ జ్యేష్ఠాయా మథమూలభే శుభగృహే లగ్నే విశుద్ధేష్టమే
సంపూజ్యాఖిల దేవతాః కృషిభువం సస్పృశ్యసన్మంగళైః
"ఓం విశ్వే మహితే నమోభగవతీ" త్యేతేన సంమంత్రితం
బీజావాపన మాద్యమేవ ఫలదం, కుర్యాత్సుతారాసువా॥
(కాలామృతము)

తా॥ అత్యంతముఖ్యములగు జ్యేష్ఠా మూలా నక్షత్రములందైనను, శుభప్రద నక్షత్రములందైనను, సప్తమశుద్ధిగల శుభగ్రహ సంబంధ లగ్నములందైనను, సకలదేవతలను పూజించి, "ఓం విశ్వే మహితే నమోభగవతి" అను మంత్రముచేత కృషిభూమిని అభిమంత్రించి, మంగళవాద్యములతో స్పృశించి ప్రథమ బీజావాపనము చేయుట శుభకరము.

విత్తనములు చల్లుటకు తిథివార నక్షత్ర ఫలములు

శ్లో॥ రిక్తాపర్వవిషప్రదోష రహితే వారే శుభానాంగృహే

క్షిప్రస్వాతిమృదుధ్రువాసురమఘావిష్ణుత్రియామ్యోడుషు
బీజావాపన మాద్యమేవ ఫలదం స్యాత్పూర్వసస్యేప రే
యద్వర్ణగ్రహవాసరేషు యదివాతద్వర్ణ బీజం వపేత్ ॥

(కాలామృతే)

తా॥ రిక్తతిథులును, పంచపర్వంబులును, త్యాజ్యఘటికలును, ప్రదోషకాలంబులు, విడిచి, శుభతిథులయందు శుభగ్రహసంబంధములగు వారములయందును, అశ్విని, హస్త, పుష్య నక్షత్రములయందును, చిత్త, రేవతి, మృగశిర, అనూరాధలయందును, రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలయందును, స్వాతి, మూల, మఘ, శ్రవణ, ధనిష్ఠ, శతభిష నక్షత్రములందును అనగా 1 క్షిప్ర, 2 మృదు, 3 స్థిర సంజ్ఞలుగల నక్షత్రములందు విత్తనములు చల్లిన శుభకరము. ఏవన్న విత్తనములు చల్లుట కావన్నెగల గ్రహముల వారములు శుభకరములని, ఒకపక్షమున జెప్పంబడెను. 3, 5, 7, 11, 13, 15 యీతిథులు బీజకర్మకు ప్రశస్తములు.

† విత్తనములు చల్లుటకు లగ్నఫలములు

శ్లో॥ మేషే చేత్పశునాశనం, బహుఫలం చేత్కర్కటే చేద్ఘటే
కుర్యాత్ప్రాణహృతించసస్యహరణం, లగ్నే మృగే సర్వదా
సింహే చోరభయం ఘటేబహుభయం బీజాప్తిరాద్యాశుభా
కన్యాగోఝషయుగ్మవృశ్చికధనుష్వేతేషుధాన్యప్రదా॥

(కాలామృతము)

† తా॥ విత్తనములు చల్లుట కారంభించిన, మేషలగ్నమునందు పశునాశనము, కర్కాటకము బహుఫలము, తుల ప్రాణహాని, మకరము సస్యహాని, సింహము చోరభయము, కుంభము అధికభీతి, కన్యా, వృషభ, మీన, మిధున, వృశ్చిక, ధనుర్లగ్నములందు ధాన్యసమృద్ధియు, శుభప్రదమును కలుగును.

వివిధవిత్తనములు చల్లుటకు వార లగ్న ఫలములు

శ్లో॥ సింహోదయే సూర్యవారే సర్వబీజాని వాపయేత్
సోమవారే మిథునలగ్నే । జల పుష్పాంకురాన్న్యసేత్॥

(ముహూర్తదర్పణము)

తా॥ ఆదివారమున సింహలగ్నమునందు సర్వబీజములు చల్లవచ్చును. సోమవారమున మిథునలగ్నమునందు రాజనపు విత్తనములు చల్లవచ్చును.

శ్లో॥ కుజస్యవారే లిల్లగ్నే । కోద్రవాన్వాపయేద్బుధః
బుధవారే సౌమ్యలగ్నే । క్రముకస్థాపనం వనం॥

(ముహూర్తదర్పణము)

తా॥ మంగళవారమున మేషవృశ్చికములయందు, కొఱ్ఱధాన్యములను, బుధవారమున మిథునకన్యలయందు పోకచెట్లు పెట్టెడి తోటను స్థాపించవలెను.,

శ్లో॥ స్థాపయేత్ఫలవృక్షాంశ్చ । తల్లగ్నే దివసే గురోః
శుక్రవారే తదుద పేత్కుసుమంతరుం॥

(ముహూర్తదర్పణము)

తా॥ గురువారమున ధనుర్మీనములందు మామిడి మొదలగు ఫలవృక్షములు నాటవలెను. శుక్రవారమున తులా వృషభములందు మల్లె మొదలగు పూలచెట్లు నాటవలెను.

శ్లో॥ మందశ్యలగ్న మందాహే । కృష్ణధాన్యానివాపయేత్

(ముహూర్తదర్పణము)

తా॥ శనివారమున మకర కుంభములయందు నువ్వులు మొదలగునవి చల్లవలెను.

సెనగ, గోధుమ, కంది విత్తనములు చల్లుటకు

శ్లో॥ మూలాత్ర్యుత్తర వైష్ణవేంద్వ దితి వస్వంత్యాజమైత్రానిలే
ష్వేవంకర్కి ధనుర్ఘట స్థిర గృహేంస్వాహుశ్చవారే శుభే॥
(దైవజ్ఞ కర్ణామృతము)

తా॥ మూల, శ్రవణము, మృగశిర, పునర్వసు, ధనిష్ట, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి, ఉత్తరాత్రయ, ఈ నక్షత్రములందును, కర్కాటక, ధనుస్సు, తుల, వృషభము, సింహము, వృశ్చికము, కుంభము, ఈ లగ్నములందును, బుధ, గురు, శుక్రవారములందును సెనగ, గోధుమ, కంది విత్తనములు చల్లుట ఫలప్రదము.

సకల ఫలవృక్షములు నాటుటకు

శ్లో॥ రేవత్యుత్తర రోహిణీ గురు కరాదిత్యేషు నక్తంచరే
వాయూవారుణవాజినోశ్చశశి జేంద్వారేషువారేషుచ
వృక్షస్థాపన బీజవాపన హలప్రారంభ కార్యేశుభం
కన్యాకర్కియుగోక్ష మీనమకరే సంపూర్ణ ధాత్రీఫలం॥
(దైవజ్ఞ కర్ణామృతము)

తా॥ శుభతిథులయందు, బుధ, గురు, సోమవారములందు, రోహిణి, అశ్విని, పుష్యమి, పునర్వసు, హస్త, మూల, స్వాతి, శతభిషము, ఉత్తరాత్రయము, రేవతి, ఈ నక్షత్రములయందు, కన్యా, కర్కాటక, వృషభ, మిథున, మీన, మకరలగ్నములయందు సమస్త ఫలవృక్షములు నాటవచ్చును. విధ విధ విత్తనములు చల్లవచ్చును. హలకర్మారంభము చేయవచ్చును. భూమి సంపూర్ణ ఫలప్రదమగును.

వృక్షచ్ఛేదనమునకు

తా॥ రోహిణి, మృగశిర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, మూల, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శతభిషము, ఈనక్షత్రములయందును, సోమ, బుధ, గురువారములందును, 2, 3, 5, 7, 10, 11, 13 ఈ తిథులయందును, మేష, వృషభ, కర్కాటక, కన్య, తుల, మకరము లందును, చ్ఛేతియశుద్ధియుండగా వృక్షములను ఛేదించుట శుభకరము.

(జ్యోతిఫలరత్నాకరము)

సర్వతోటలు వేయుటకు

హస్త, చిత్త, విశాఖ, మూల, శతభిషము, స్వాతి, ఉత్తర, ఉత్తరాభాద్ర, ఉత్తరాషాఢ, రోహిణి, జ్యేష్ఠ, అశ్విని, పునర్వసు, పుష్యమి, అనూరాధ, కృత్తిక, పుబ్బ, పుర్వాషాఢ, పూర్వాభాద్ర ఈనక్షత్రములందు గురు, సోమ, బుధ, శుక్రవారములందు గండరిక్త తిథులయందు సమస్తమైనతోటలు వేయవచ్చును.

(ముహూర్తాంశము)

చెఱుకుతోట వేయుటకు

శ్లో॥ వాక్పతీచాశ్వినిహస్త । మృగమైత్రనిశాచరమ్
యిక్షుస్థాప్యంశుభావహామ్॥   (ముహూర్తాంశము)

తా॥ పుష్యమి, అశ్విని, హస్త, మృగశిర, అనూరాధ, మూల, ఈనక్షత్రములందు చెఱుకుతోటలువేసిన ఫలవంతములగును.

రేగు, అరటి, పనస, మామిడితోటలు వేయుటకు

శ్లో॥ పుష్యోత్తరాభాద్ర మఖాశ్విపౌష్ణ ।
మైత్రార్యభేషుక్రిమికీటవృషాంగనాసు
పూర్ణాజయా సుభృగువిద్గురువాసరేషు ।
సంస్థాపనం కదళిచూత పనస బదరీ వనాదికార్యం॥

(ముహూర్త సుధాసారసంగ్రహము)

తా॥ పుష్యమి, ఉత్తరాభాద్ర, మఖ, అశ్విని, రేవతి, అనూరాధ, ఉత్తర, ఈ నక్షత్రములందు, మేష, వృశ్చిక, వృషభ, కన్యా లగ్నములందును, 3, 5, 7, 10, 12, 15 ఈ తిథులయందును, బుధ, గురు, శుక్ర వారములందును, రేగు, అరటి, పనస, మామిడివనములు వేసిన చక్కగా ఫలించును.

వంగతోట వేయుటకు

శ్లో॥ భరణి శ్రవణం స్వాతి । మఖామూలశ్చ రేవతీ
వసుష్ఠంగిరిశోభేషు । వార్తాకి స్థాపనం శుభమ్॥
(ముహూర్తాంశము)

తా॥ భరణి, శ్రవణము, స్వాతి, మఖ, మూల, రేవతి, ధనిష్ఠ, అశ్విని, ఈ నక్షత్రములయందు వంగనారు నాటినచో మంచిఫలితము కలుగును.

అంట్లు కట్టుటకు

శ్లో॥ హస్తాశ్వపుష్యోత్తరరోహిణీషు । చిత్రానురాధామృగరేవతీషు
స్వాతౌధనిష్ఠాచమఖాచమూలా । బీజోత్తరుత్కృష్టఫలంవదంతి॥
(ముహూర్తాంశము)

తా॥ హస్త, అశ్విని, పుష్య, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, చిత్త, అనూరాధ, మృగశిర, రేవతి, స్వాతి, ధనిష్ట, మఖ, మూల, ఈనక్షత్రములందు అంట్లుకట్టినచో బాగుగాఫలించును.

పాదులు పెట్టుటకు

శ్లో॥ స్వాతి త్రిష్యాశ్విని వారుణేషు। మూలావిశాఖాయ మృదుధ్రువేషు
లతౌష దీపాది సర్వోప వేషు। శుభ ప్రయుక్తం మునయోవదంతి॥
(ముహూర్తాంశము)

తా॥ స్వాతి, పుష్యమి, అశ్విని, శతభిషం, మూల, విశాఖ, ఈనక్షత్రములందు సమస్తమైన తీగెలు గల పాదులుపెట్టిన బాగుగా కాయును.

చెట్లు పాతుటకు

శ్లో॥ రేవత్యుత్తర రోహిణీ గురుకరాదిత్యేషు సత్తం చ రేవాయహా
వాయువాశ్వి సోశ్చ శశిజేజ్య శ్రేషు వారేషుచేత్,
వృక్షస్థాపన బీజవాప హాలప్రారంభ కార్యేశుభం
కన్యాకర్కటయుగ్మ మీనధను పేస్సంపూర్ణ ధాత్రీఫలమ్ ॥
(ముహూర్తసుధాసార సంగ్రహము)

తా॥ రేవతి, ఉత్తర, రోహిణి, పుష్య, హస్త, పునర్వసు, మూల, స్వాతి, శతభిషం, అశ్విని, యీ నక్షత్రములందును, సోమ, బుధ, గురు, శుక్రవారములందును, కన్య, కర్కాటక, మిధున, మీన, ధనుస్సు, వృషభ లగ్నములందును, శుభతిదులందును, సమస్తమైన చెట్లులు నాటవచ్చును. సమస్త బీజములు చల్లుటకును, హాలకర్మ ప్రారంభమునకును శుభప్రదములు.

పొగాకుతోటలు-గంజాయితోటలు వేయుటకు

శ్లో॥ విశాఖ రేగురా రార్ద్రే। తుసింగే కాల వాతయోః
గురుభౌమార్క వారేషు। స్థాప్యంచే ధ్ధూమ పత్రకమ్ ॥
మూలోత్తరాదిశిశ్నక్ర। పౌష్ణమైత్ర కరేందుషు।
భౌమార్క గురువారేషు। స్థాప్యాంగాంధారికస్యచా ॥
(ముహూర్తసుధాసార సంగ్రహము)

తా॥ మృగశ్శిర, పుష్యమి, ఆరుద్ర, అశ్విని, భరణి, స్వాతి, యీనక్షత్రములందు శుభతిథులయందు, ఆది, మంగళ, గురువారము లందు పొగాకుతోటలు వేసినచో చక్కగా ఫలించును. ఉత్తర, పున

ర్వసు, జ్యేష్ఠ, రేవతి, అనూరాధ, హస్త, మృగశిర ఈనక్షత్రము లందు, ఆది, మంగళ, గురువారములందు గింజాయితోటలు వేయుట శుభకరము.

ఉల్లి, కంద, తోటలు వేయుటకు

శ్లో॥ రేవత్యశ్విని మైత్రవాయువరుణా
దిత్యేంద్రవిష్ణిజ్యమూలాంకార్యేందుషు ।
భానుసోమగురువారే ప్యేవవృద్ధి ప్రదం।
పూర్ణయాంమృగమీనకీటకధనుః।
కుంభేషుచారోకోదయే స్థాప్యం।
గృంజనబీజమాహురితివాశిష్టాత్రిగర్గాదయః ॥
(ముహూర్త సుధాసారసంగ్రహము)

తా॥ రేవతి, అశ్విని, అనూరాధ, స్వాతి, శతభిషం, పునర్వసు, జ్యేష్ఠ, శ్రవణం, పుష్యమి, మూల, హస్త, ఉత్తర, మృగశిర, యీ నక్షత్రములయందు. ఆది, సోమ, బుధ, గురు, శుక్రవారములందు, సూర్యోదయ కాలమునందు, ఉల్లితోట, కందితోటలు పైరుపెట్ట వలెను.

ప్రత్తి పైరునకు

శ్లో॥ కార్పాసస్యచబీజవాపనవిధి గుర్వర్కవారేంగనా
కర్క్యాంతేష్వదితియ్యమార్కగురువాతాద్యంత్యదైత్యేందుషు॥
(ముహూర్త సుధాసారసంగ్రహము)

తా॥ పునర్వసు, భరణి, హస్త, పుష్యమి, స్వాతి, అశ్విని, రేవతి, మూల, ఈనక్షత్రములును, 2, 3, 5, 7, 10, 13, యీతిథు లును, సోమ, బుధ, గురు, శుక్రవారములును, గురు బుధులు కేంద్ర ములయందుండగా ప్రత్తిపైరు పెట్టుటమేలు.

ఖర్జూర, పోక, కొబ్బరితోటలు వేయుటకు

శ్లో॥ వాక్పుష్యాశ్వినీహస్త । మృగమైత్రాసు రేవతీచ ।
ఖర్జూరనారికేళక్రముకతరు । సంస్థాపనం శుభమ్ ।
పూర్ణాఖ్యపయతిథ్యేషు । శుభవారే శుభోదయే ॥
(ముహూర్త సుధాసారసంగ్రహము)

తా॥ పుష్యమి, అశ్విని, హస్త, మృగశిర, అనూరాధ, మూల, ఈనక్షత్రములందును, బుధ, గురు, శుక్రవారములందును, స్థిరలగ్నములందును, శుభతిథులయందును, ఖర్జూర, పోక, కొబ్బరితోటలు వేసినచో ఫలప్రదములగును.

సస్యములు చిత్తపట్టకుండుటకు

శ్లో॥ యుక్షరాక్షసపక్షిణా । కీటకైః క్రిమికీటకైః
సర్వపీడా వినాశాయ । యాజ్ఞా శుద్ధివిభీషణా ॥
(ముహూర్తాంశము)

తా॥ పై శ్లోకమును ఒక తాటియాకుపైన వ్రాసి, చక్రముగా చుట్టి దానికి ధూపము వేసి, చేనుమధ్య దానినికట్టినచో చిత్తపట్టనేరదు.

బెదురు కొయ్యకు

సీ॥ ఖరఫణి చంద్రుల ♦ కణుజులురారావు
బ్రహ్మేంద్ర మూలల ♦ పందిరాదు
అదితి వాసవనిల ♦ రావెనుబోతులు
పుష్యచిత్తల । పులులురావు
శ్రవణ విశాఖల ♦ చేరవు మృగములు
మఖయందు చోరులు ♦ మరియురాదు

పూర్వత్రయంబున • బోట్లును దుప్పులు
భరణియందు పల్గులు • పారిపోవు
తే॥ స్థిరములగు లగ్నములకు వా • సరములందు
కొమరి ముసిడైన తుమ్మైన • కొయ్యయొకటి
నొక్కక్రేటున ఖండించి • గొనసి చేను
నడుమ పాతిన జంతుజా • లములురావు॥

(జ్యోతిషఫలగ్రంథము)

† తా॥ హస్త. ఆశ్లేష. మృగశిర. ఈనక్షత్రములందు కణుజులును, రోహిణీ. మూలలయందు పందులును. పునర్వసు, జ్యేష్ఠ, స్వాతులందు యెలుగుబంట్లును, పుష్యమి, చిత్తలందు పులులును, మఖయందు చోరులును, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్రలయందు, దుప్పులును. భరణియందు దుప్పులును, కొమరి. ముసిడి, తుమ్మ, ఈమూడుజాతులలో యేకఱ్ఱగాని ఒక్కక్రేటున ఖండించి ఆకొయ్యను చేనునడుమ స్థిరలగ్న నక్షత్రవారములందు పాతినచో, పై జంతు సమూహములు రావు.

చే ల కా పు న కు

శ్లో॥ చిత్రాశ్విని వహ్నినిశాచరేషు । జీవేందుజంభార్గవవాసవానాం
సస్యంచగుప్తిం మృగనాగచోరైః। క్రోడాదికై స్స్యాద్భయనాశనంచ

(ఫలగ్రంథము)

తా॥ చిత్త, అశ్విని, ధనిష్ఠ, కృత్తిక, మూల, ఈనక్షత్రములందును, బుధ, గురు, శుక్ర వారములందును, చేనుకాపునకు వెళ్ళినచో ఆచేనునకు అడవిపందులు మొదలగు జంతువులచేతను, గోరింకలు మొదలగు పక్షులచేతను, పాములవలనను, చోరులవలనను భయ ముండనేరదు.

చే ను పా లి చే యు ట కు

శ్లో॥ ధ్రువథాత్వకరాదిత్య । గురుత్వాష్ట్రీచమూలభే

మైత్రవాయుమఘాపౌష్ణ । గురుశుక్రేవ భాస్కరే
జయపూర్ణాతిథిష్వేషు । సర్వసస్యానకృంతనమ్ ॥

(ముహూర్తాంశము)

తా॥ అశ్విని, రోహిణి, హస్త, పునర్వసు, పుష్యమి, చిత్త, మూల, అనూరాధ, స్వాతి, మఖ, రేవతి. ఈనక్షత్రములందును, గురు, శుక్ర, ఆదివారములందును. జయ, పూర్ణతిథులయందును చేనుపాలి అంటవచ్చును.

చేనుకోతకు, కుప్ప వేయుటకు

శ్లో॥ మూలాత్స్యుత్తరవైష్ణవేందదితివస్వంత్యాదిమైత్రానిలే
ష్వేవంకర్కిధనుర్ఘట స్థిరగృహేష్వాహుశ్చవారేశుభే
బీజావాపనమన్వహంచణకగోధూమాఢకానాంశుభం
మూలాత్స్యుత్తరమైత్రసార్పమఖవిష్ణ్వంత్యేజ్యభేబంధనం॥

(ముహూర్తసుధాసార సంగ్రహము)

తా॥ మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శ్రవణము, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి, ఈనక్షత్రములయందును. స్థిరలగ్నములందును, బుధ. గురు, శుక్రవారములందును, చేనుకోయవచ్చును. కోసినసస్యములను కుప్పలువేయవచ్చును.

కుప్పలు నూర్చుటకు

కృత్తిక, మృగశిర, ఆరుద్ర, పుష్యమి, మఖ, హస్త, మూల, శ్రవణము, ధనిష్ఠ ఈనక్షత్రములందు కుప్పలు నూర్చుటమంచిది.

(జ్యోతిషసారసంగ్రహము)

నూర్చిన గింజలు తెచ్చుటకు

శ్లో॥ మృదుక్షీ ప్రాఖ్య ఋక్షేషు । శశిభృగ్వీజ్య వాసరే
చంద్రతారాబలేచ స్యాన్న । వ్యధాన్యాగమం శుభమ్ ॥

(ముహూర్త సుధాసారసంగ్రహము)

తా॥ చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, అశ్విని, పుష్య, హస్త ఈ నక్షత్రములయందును, సోమ, గురు, శుక్రవారముల యందును, పూర్ణ తిథులయందును, చంద్రతారాబల యుక్తమును చూచి క్రొత్తగింజలు యింటికి తెచ్చుట మంచిది.

గింజలు పాతరలో పోయుటకు

అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషము, ఉత్తరాభాద్ర, రేవతి, ఈ నక్షత్రములయందును, సోమ, బుధ, గురు, శుక్రవారములందును, వృషభ, మిధున, సింహ, కన్య, వృశ్చిక, ధనుర్మీన లగ్నములందును, ధాన్యస్థాపన చేయుట శుభము.

(దైవజ్ఞా దర్పకము)

ధాన్యము దంచుటకు

మఖ, పుబ్బ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, రేవతి ఈనక్షత్రముల యందును, సింహలగ్నమునందును, ధాన్యము దంచుట ఫలప్రదము.

(దైవజ్ఞా దర్పకము)

క్రొత్త అన్నము తినుటకు

శ్లో॥ తిష్యాదిత్యాశ్వి దైత్యాధిప వసుపరమేష్ట్యంత్య చిత్రా
విశాఖాశ్రిస ప్రాచేతసార్కశ్వసన పితృనిశాధీశ

సుద్రశ్రో త్తరాసుదిత్యాశ్విని త్వాష్ట్రపౌష్ణే శేసాళిషుచ ।
శుభతిథౌ చాష్టమాస్థం శశాంకం హిత్వా మందే,
సురౌవా శుభమితి మునయోఽన్నవ్యధాన్యాన్న భుక్తిమ్॥

(ముహూర్తసుధాసార సంగ్రహము)

తా॥ పుష్యమి, పునర్వసు. అశ్విని, మూల, ధనిష్ఠ, రోహిణి, రేవతి, చిత్త, విశాఖ, శ్రవణ, శతభిషము, హస్త, స్వాతి, మఖ, మృగశ్శిర, అనూరాధ, ఉత్తర ఈనక్షత్రములును, 2, 3, 5, 7, 10, 13, ఈ తిథులును, 1, 8, 12 ఈలగ్నములందు అష్టమిచంద్రుడు లేకుండ శని, గురువారములందు క్రొత్త అన్నము భుజింపవచ్చును.

ధాన్యము అమ్ముటకు

రోహిణి, ధనిష్ఠ, శతభిషము, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, ఈ నక్షత్రములందు గింజలు అమ్ముటమంచిది.

(జ్యోతిషసార సంగ్రహము)

పాదులనుండి ప్రారంభమున కాయలుకోయుటకు

మంగళ, శుక్రవారములు, పూర్ణిమ, అమావాస్యలు, నవమి, చవితి, తిథులు గ్రహదినములు పనికిరావు. ఈ దినములలో కాయలు కోసిన పాదులు చెడిపోవును. (ముహూర్తఫల సర్వస్వము)

గానుగ, బండి పూయుటకు

శ్లో॥ అశ్విపౌష్ణానురాధాచ । హస్తాపుష్యమృగస్తథా
షట్తారమాతలన్నాస్తి । భ్రమణంచ విశేషతః॥

తా॥ అశ్విని, రేవతి, అనూరాధ, హస్త, పుష్యమి, మృగశ్శిర, ఈనక్షత్రములందు గానుగ, బండి పూయవచ్చును: 2, 3, 5, 7, 10,15

ఈ తిథులును, సోమ, బుధ, గురు, శుక్రవారములును, మేష, కర్కాటక, తుల, మకర, మిథున, కన్య, మీనలగ్నములును తారాబలము చంద్రబలము సరిపడగా చెఱకునాటుటయు, నూరుటయు, ఎత్తవచ్చును. నూనె, చెఱకురసము తీయు ప్రారంభించవచ్చును.

(ము. ఫ. స॥)

ఏతము ఎత్తుటకు

సోమ, బుధ, గురు, శుక్రవారములు. 2, 3, 5. 7, 10, 11, 13, 15, తిథులు శుభకరములు.

క్రొత్తగింజల రాశి కొలుచుటకు

శ్లో॥ మైత్రార్కేందుమఖోత్తరాత్రయహయత్వష్ట్రాంత్యభాగ్యత్రయ
బహ్మాంగీరసభేషుభద్రజయ పూర్ణాఖ్యేతిదాచేచ్ఛుభం
గోసింహాంత్యఘటాంగనాయుగ ధనుర్లగ్నేషుభృగ్వార్యయో
ర్వారేపాపగ్రహేషుపాపఖఘరాసౌమ్యాశ్శుభేషుస్థితాః
స్వాద్వారస్థితే మూర్ఛముహూర్తసహితేసేందూదయేవాతథా
ఋక్షత్యాజ్యయుతేషు మానసమయప్రాప్తేతులగ్నేయదా
మధ్యేఽభ్రస్యముఖర్క్షతోరణయుతే చేద్ధాన్యరాశేఃక్రమా
న్మందంమానమితి బ్రువంతిమునయో తద్వృద్ధిసంప్రాప్తయే॥

(దైవజ్ఞకర్ణామృతము)

తా॥ 2, 3. 5, 7, 8, 10, 12, 13, 15 ఈ తిథులయందును, గురు, శుక్రవారములందును, ఉత్తరాత్రయ, పూర్వాత్రయ, రోహిణి, మృగశిర, పునర్వసు, హస్త, చిత్త, అనూరాధ, రేవతి, అశ్విని, నక్షత్రములందును, వృషభ, మిథున, సింహ, కన్య, ధనుస్సు, కుంభ, మీనలగ్నములందును, శుభప్రదము,

ఆ ముహూర్తలగ్నమునకు త్రిషడాయవ్యయాష్టమములందు పాపులును, కేంద్రకోణములందు శుభులును, యుండిరేని, శుభకరము. చంద్రోదయముతోనైనను, వారముహూర్తములతోనైనను, లగ్నమునకు మధ్యకాలమున యివి ఏచ్ఛసమయమందైనను, అంతరిక్షమందు మఖానక్షత్రము సుధ్యాహ్నమైయుండగా క్రొత్తగింజలరాసులు కొలిచినచో వృద్ధియగునని మహర్షులు చెప్పియున్నారు.

రాశికొలతకు ప్రత్యేక వారఫలములు

శ్లో॥ బుధస్త్రిభాగం, వసుభాగముర్వీజోరవిర్దశాంశంచశశికళాంశం
శనైశ్చరోవింశతిభాగమాహరేన్న భాగహారా, గురుభార్గవౌతథా॥
(దైవజ్ఞకర్ణామృతము)

తా॥ బుధవారమందు రాశిని కొలచిన రాశియొక్క మూడవపాలును, మంగళవారమునందు ఎనిమిదవపాలును, ఆదివారమునందు పదియవపాలును, సోమవారమునందు పదహారవపాలును, శనివారమునందు యిరువదియవపాలును రాశిలో క్షీణించును. కావున గురు శుక్రవారములందు కొలుచుట శ్రేష్టమని ఋషులు ఏచియించిరి.

వాపీకూపాది వివరములు

శ్లో॥ ద్వారహీనోభవేత్కూపో । ద్వారేణైకేనవాపికా ।
నైకద్వారాపుష్కరిణీ । దీర్ఘాకారాతు దీర్ఘికా ।
కుల్యావిధూతతోయశ్చ । తటాకః పరికీర్తితాః॥
(జలార్గళశాస్త్రము)

తా॥ ద్వారములు లేనిది కూపము, ఒకద్వారముగలది వాపి, అనేక ద్వారములు (నాల్గుద్వారములు) కలది పుష్కరిణి, పొడవుగనుండునది దీర్ఘిక, కాలువల జలప్రవాహములచేత నిండునది తటాకము అని చెప్పుదురు.

నిర్మాణ ఫలము

శ్లో॥ ఏకుర్వంతినరాఃపుణ్యాః । పురేపానీయశాలకమ్ ।
విష్ణునాసహమోదంతే । యావదూభిమండలేజలే ॥

(విశ్వకర్మ)

తా॥ వాపి, కూప, తటాకాదులును, దేవాలయములును, నిర్మించిన పుణ్యాత్ములు విష్ణులోకమునందు చిరకాలము నానావిధ సౌఖ్యముల ననుభవింతురు.

తటాక కూపారంభ ముహూర్తములు

శ్లో॥ హస్తేచాంబుప పౌష్ణ కేశవ సాఖా । మిత్రో త్తరా రోహిణీ।
దేవేజ్యేషుచ శుక్ర సౌమ్య శశభృద్వాగీశ వారాః శ్రే
రిక్తాఛిద్ర తిథీ విహాయ వృషభేనక్రే కులీరే ఘటే
మీనే కూప తటాక కర్మసుగురు యశ్మిన్‌శుద్ధేష్టమే ॥

(ముహూర్తసుధాసార సంగ్రహము)

తా॥ హస్త, ధనిష్ట, పుష్యమి, శ్రవణము, మఖ, అనూరాధ, ఉత్తరాషాఢ, రోహిణి, పునర్వసు. ఈనక్షత్రములును, శుక్ర, బుధ, సోమ, గురువారములును, యీషడ్వర్గములయందును, 2, 3, 5, 7, 10, 13, ఈతిథులయందును, వృషభ, మకరం, కర్కాటక కుంభ, మీన లగ్నములందును, అష్టమ శుద్ధిగల్గినట్టి ముహూర్తమునందు పూర్వాహ్ణమునందు నూతులు, చెఱువులు తవ్వినచో, శాశ్వతముగా జలప్రదములై యుండును.

నాచే రచియింపఁబడిన పంచవాస్తు పారిజాతమునుండి విశేషాంశములు యీదిగువ వ్రాయుచున్నాను

1. లగ్నమందు బుధుఁడుగాని, గురుఁడుకాని, కేంద్రములయందు చంద్ర శుక్రులుగాని ఉన్నయెడల జలప్రదమగును. లగ్న

ద్వితీయ, తృతీయ, చతుర్థములయందు పాపగ్రహము లుండ కూడదు.

2. కూపాకారముగ నొక చక్రమును వ్రాసి దానియందు రోహిణి నక్షత్రము మొదలు తూర్పునుండి మూడేసి నక్షత్రముల వంతున ఠ దిక్కులలోను 24 గును మధ్యను 3 ను లిఖించి సదరు స్థలములలో నున్న నక్షత్రములలో చంద్రుడున్న నక్షత్రము సదరు చక్రమునకు తూర్పు, దక్షిణము, నైఋతి, వాయువ్య, దిక్కులలో నున్న యెడల జలనాశనమనియును, ఆగ్నేయ దిశలో నున్నచో పూర్ణ జలమనియును పశ్చిమ దిశలో నున్నచో అమృతసమానమనియు, ఉత్తరదిశలో నున్నయెడల రుచికరంబనియును, ఈశాన్యదిశలో నున్నయెడల లవణయుక్తము మనున్ను, మధ్యలో నున్నచో, త్వరలో జలప్రదమనియును గ్రహింపబడెను.

3. నివసించు గృహమునకు భావి యీశాన్యభాగమునందుండె నేని ఐశ్వర్యము, తూర్పున వృద్ధి, ఆగ్నేయమున పుత్రనాశనము. దక్షిణమున సౌఖ్యము, నైఋతి అరిష్టము, పడమర మరణము, వాయువ్యమున సంపద, ఉత్తరమున శత్రుభయము, మధ్యప్రదేశమున నాశనము కలుగును.

స్థ ల ప రీ క్ష

శ్లో॥ శుభ్రవస్త్రోపమాతోయాద । తుల్యావర్ణశిలాధరా
అక్షయం కురుతేతోయం । సర్వప్రాణిసుఖావహామ్॥

(జలార్గళశాస్త్రము)

తా॥ తెల్లనిబట్టవంటిరంగును, తేనెవర్ణముగల రాళ్లును ఎచ్చట నుండునో, సమస్తప్రాణులకు సుఖమును కల్గించు జలసమృద్ధికలిగి యుండును. వైడూర్యములు, పెసలు, తుమ్మెదలు ఈవర్ణముగల రాళ్ళుసమీ

పమునందు సమృద్ధిజలముండును. ముత్యములు, వెండి, బంగారము, హరిదళము వర్ణములుగల రాళ్లుండు చోట సంపూర్ణ జలముండును. మద్ది చెట్టు, బిల్వవృక్షము, నెల్లి చెట్టు, తిప్పతీగె, పొన్నగంటి, యుపియున్న తావులందు జలముండును. నల్లనువ్వు త్రికిగాని, యెఱుపునువ్వు త్రికిగాని, కుశ దర్భలున్నచోటులందు జలముండును. ఖర్జూరంబు. నేలతామర, తామర. కానుగ, పచ్చిక ఇవికల ప్రదేశమునందు జలముండును. సున్నపురాళ్ళతోగూడి యెఱ్ఱనగు భూమియందు చేదుజలముండును. తీగలు, ఆకులు, దట్టముగను, పచ్చగనుండు ప్రదేశమునందు జలముండును. కపిలవర్ణముగల నేలయందుప్పునీరుండును. తెల్లటి నేలయందు కొంచె ముప్పనగల నీళ్ళుండును నల్లని నేలయందు తియ్యని నీళ్ళుండును. కొండమీద కొంపయున్నచో ఒకమట్టుప్రమాణమున నీరుండును.

తటాకవాపీ ఆకారనిర్మాణ ఫలములు

శ్లో॥ త్రికోణం చతురస్రంచ । వర్తులం చోత్తరం స్వస్తికమ్ ।
ధనుషం కలశం పద్మం । మధ్యమం తజ్జలాశ్రయమ్ ॥

(విశ్వకర్మప్రకాశిక)

తా॥ నీళ్ళకై నిర్మించబడిన వాపీతటాకాదులు త్రికోణాకారముగానైనను నాలుగంచులు గలదానిగానైనను ఉండెనేని మిక్కిలి శ్రేష్టము. ధనురాకారముగానైనను కలశాకారముగానైనను పద్మాకారముగానైనను ఉండెనేని మధ్యమఫలము.

సర్పాకారము, ఉరగాకారము, ధ్వజాకారములు కూడవు. స్వ్యానాకారము సౌఖ్యము కలుగజేయును. నూయి వర్తులాకారము శుభము.

తటాక నిర్మాణము

శ్లో॥ పాలీప్రాగపరాయితాంబుసుచిరం దత్తేనయామ్యోత్తరా
కల్లోలైరవదారమేతి మరుతా సా ప్రాయశః ప్రేరితైః

తాంచేదిచ్ఛతిసార దారుభిరసాంసంపాతమాపారయే
త్పాషాణాగ్ని భిరేవ వా ప్రశమిచయంత్యోష్ణ ఘ్నాకాశ్యాదిభిః।
(జలార్గళశాస్త్రము)

తా॥ చెరువులకు గట్టులు, పొడవుపెద్దవిగాను కట్టిన బహు కాలము జలముండును. దక్షిణోత్తరములు దీర్ఘ గట్టులు చేసిన పడమటి గాలి కొట్టుటచేత అలలు లేపబడి ప్రవహించును. జామములేని చెరువు అశుభము చెరువుగట్టులు మిగుల బలముగల కొయ్యలచేనైననురాళ్లతో నైనను ముందుప్రక్క దృఢముగాకట్టి వెనుకప్రక్క మన్నుపోసి, ఏనుగులు, పశువులు, మొదలగువానిచే త్రొక్కించి గట్టిగానుండు నట్లు చేయవలయును.

గట్లమీఁద చెట్లునాటుట

శ్లో॥ కకుభవటామ్రప్లక్షకదంబై । స్సనిచులజంబు వేతసనీపైః
కురవకతాలాశోకమధూకై । ర్వకుళవిమిశ్రైశ్చావృతతీరామ్॥
(జలార్గళశాస్త్రము)

తా॥ చెఱువుగట్టుమీఁద వంశముద్ది, మఱ్ఱి, మామిడి, జువ్వి, కడిమి, ఎఱ్ఱగన్నేరు, నేరేడు, ప్రబ్బలి, వేప, ఎఱ్ఱగోరింట, తాటి, అశోకము, ఇప్ప, పొగడ, మొదలగు వృక్షములు వేయవచ్చును.

నడబావి నిర్మాణము విశేషము

శ్లో॥ సీరాయుక్తసలిలాం సుఖావతరణాం తీరస్థపుష్పద్రుమాం
కూజద్వ్యాళవిహంగమాంసు తరుణీమత్యాయతాం దీర్ఘికామ్।
కుర్యాత్తత్రసముల్లసత్కమలినీ పత్రైః క్వచిచ్ఛాదితాం ।
శ్యామాలోక నవమాలికాం విదధతీం నీలోత్పలానిక్వచిత్॥
(విశ్వకర్మప్రకాశిక)

తా॥ అనేక జలనాడులతో గూడినదియును అంత సుఖముగ దిగునట్టి సోపానములు గలదియును కిలకిలారవములుచేయు నానావిధ పక్షులతో గూడిన పూలచెట్లు గలదియును, మిక్కిలి చిత్రములగు పడవలు గలదియును, విధ విధములగు కమలములు, కలువలుగలిగి మిగుల విశాలముగను యుండు నడబావిని నిర్మింపవలయును.

ఉద్యానవన నిర్మాణము

శ్లో॥ విలంబినో యత్రతటస్థ సుప్రసన్నపుష్కరిణీలోకసమా ప్రసన్నైస్తైరివ
శమంద శంతః కలహంస భష మహాక్రౌంచద్వనైస్సుమ్య రిమునోసి మాణిః॥

తా॥ వాపీకూప తటాకాదులు విస్తారముగా పుష్పఫలాదులచే మిక్కిలి దట్టంబులగు కొమ్మలతో వ్రేలుచుండే వృక్షములు గలదియును, కలహంస, కారండవ, చక్రవాక, జలకుక్కుటాది పక్షిగణములచే గూడిన యనేక కొలంకులు గలదియును, మల్లిక మాలతి మొదలగు సువాసనగల పుష్ప వృక్షములు గలదియును, అగు ఉద్యానవనమును నిర్మింపవలయును.

ఆరంభ ముహూర్తములు

శ్లో॥ అనూరాధా మఖాహస్త । రేవతి చోత్తరాత్రయే ।
రోహిణీయుగళే పుష్యే । ధనిష్ఠా శతతారయోస్తథా
పూర్వాషాఢాభి దేచైవ । శుభేమాసి శుభేదినే
వాపీకూప తటాకానా । మారంభః కథితో బుధైః॥ (జలార్గళ)

తా॥ అనూరాధ, మఖ, హస్త, రేవతి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, ధనిష్ఠ, పుష్యమి, శతభిషము, పూర్వాషాఢ, ఈనక్షత్రములయందు శుభమాస శుభదినములందు వాపీకూపతటాకాది ఆరామములు ప్రారంభించుట శుభము.

ఎట్టి జలమునైనను మధుర జలముచేయుట

శ్లో॥ అర్జునముస్తోశీరైస్సనాగకోశాత కామలచూర్ణైః
కతక ఫలచూర్ణయుక్తైః కూపేయోగః ప్రదాతవ్యః
కలిలం కటుకం లవణం విరసం సలిలంచా శుభగంధి భవేత్
తదనేకభవత్యమలం సరసం శుభగంధి గుణైరసరైశ్చయుతం॥

తా॥ వాపీకూపాదులయందు, క్షారోదకము గలిగియుండినను, బురదగ నుండినను, వగరుగ నుండినను, దుర్గంధముగను ఉండిన-చో వంకమద్ది, చెట్టుపట్ట, తుంగగడ్డలు, వట్టివేళ్ళు, శొంఠి, బీరవిత్తులు. ఉసిరికపొట్టు, చిల్లగింజలు వీనిని చూర్ణముచేసి, ఆజలములందు కలిపినచో మధురజలములగును.

శ్రీపరమేశ్వరాయనమః

వ్యవసాయ సామెతలు

—: * :—

1 అంటుబొడ్డు ఆస్రుతెల ఎద్దుకు, జాఱుబొడ్డు చనుకట్టు ఆవుకు

2 అకాలపువాన ఆరికలకాండు

3 అచ్చివచ్చిన భూమి అడుగడే చాలును

4 అడవిపంది చేనుమేసిపోతే, ఊరపంది చెవులుకోసినట్లు

5 అడుగడుగునకు నిక్షేపము

6 అతివృష్టి, అనావృష్టి

7 అత్తపలికినకోడలు, చిత్తపట్టిన వరిచేను, బాగౌను

8 అదును తప్పినపైరు, ముదిమివాని బిడ్డ ఒకటి

9 అదును కాని పదును

10 అదునున పొదలో చల్లినా పండును

11 అదను నెఱిఁగి సేద్యము, పదను నెఱిఁగి పైరు వెయ్యవలెను

12 అనోరాధ కార్తిలో, అనాధకఱ్ఱయినా యీనును

13 అనోరాధ కురిస్తే, మనోరోగాలు పోతాయి

14 అన్ని కార్తులు కుఱియకపోతే, హస్త తప్పక కుఱియును

15 అన్నీపండిన కాపువానికి, అన్నం కఱవు

16 ఆయితే ఆరిక, కాకుంటే కంది, దున్ని చల్లితే శనగ

17 అయిదు నాళ్ళపైచాలే తోలినట్లు

18 అరవైఆరు పిండివంటలు ఆవుచంటిలోనున్నవి

19 ఆర్లగొడ్డు పితుకునా!

20 అశ్వని కురిస్తే, అంతా నష్టము

21 అశ్వని కురిస్తే, అడవిలోకి చాలదు

22 ఆకాశధార దిగినచో, ప్రజలందరు బ్రతుకుదురు

23 ఆకాశము గుఱ్ఱ్రతొక్కుడు పడితే, అతిసమీపములో వర్షమున్నది

24 ఆ కాపకు ఈకంపానికి లిపి ఒకగోలుగా

25 ఆగొడ్డు మంచిదైతే ఇప్పటికి గోసే ముప్పుగాలో యేను

26 ఆబుఱ్ఱలో పెత్తనాలే

27 ఆసుదప్పు విత్తులు ముత్యాలగునా?

28 ఆరికకు చిత్తగండం, ఆముదానికి సల్లగండం

29 ఆరికచల్లిన రెడ్డికి, ఆలూమగలకు ఒకటేచీర

30 ఆడుగకోసిన ముహూర్తముననే, కంది కూడాకోయవలెను

31 ఆరుద్రకార్తె పిత్తనాసకే, అన్నముపెట్టెసు గుంటక సేగిలేరు

32 ఆరుద్ర ఉఱిమితే ఆఱువానలుపాను

33 ఆరుద్రతో అదునుసరి

34 ఆరుద్రకురిస్తే, దారిద్ర్యములేదు

35 ఆరుద్ర బిందిస్తే, అఱువై రోజులు వఱపు

36 ఆరుద్రలో అడ్డెడు చల్లితే పుట్టెడు పండును

37 ఆరుద్ర ప్రథమపాదమున విత్తనమువేస్తే ఆరంభములు చేయును

38 ఆరుద్ర వానలకు ఆమ్లములు ఫలించును

39 ఆరుద్రవాన, అదునువాన

40 ఆరుద్రవాన వేసిన ఆరికె, ఆకులో పెట్టిన అన్నముతో సమము

41 ఆవుచేనిలో మేస్తుంటే, దూడగట్టున మేయునా?

42 ఆవులు ఆవులు కుమ్ములాడి, లేగలకాళ్ళు విఱుగద్రొక్కినట్లు

43 ఆశ్లేషలో అడుగుకు ఒకచినుకుపడినా, అడిగినన్ని వడ్లుపండును

44 ఆశ్లేషకురిస్తే, ఆరోగ్యము కలుగును

45 ఆశ్లేషకురిస్తే, ముసలియెద్దు ఱంకెవేయును

46 ఆశ్లేషకార్తె అసిరితే అసిరినట్లు, ముసిలితే ముసిలినట్లు

47 ఆశ్లేషలో వూడ్చినట్లయితే, అడిగినంతధాన్యము

48 ఆశ్లేషవాన, అరికాలు తేమ

49 ఆషాఢానికి ఆగపోతాలు

50 ఆషాఢశుద్ధ సప్తమీ, అష్టమీ, నవమీ, దశమూలు చంద్రుడు గుడి కట్టితే, సస్యములన్నియు పండును

51 ఇంటివారు గ్రుడ్డిగేదెలంటే, పొరుగువారు చూడిగేదెలన్నట్లు

52 ఈనేగా పట్టి చప్పుడుపట్టియున్నట్లు

53 ఈముసి గానాణిక్యముతో సమానమన్నట్లు

54 ఉండేవాడు ఉలవ, వెళ్ళేవాడు నువ్వుచల్లవలెను

55 ఉత్తరచూచి ఎత్తరగంప

56 ఉత్తరఉరిమితే, ఎత్తరగంప

57 ఉత్తర ఉఱుముతప్పినా, రాజుమాటతప్పినా, చెదపురుగునకు ఱెక్కలువచ్చినా కష్టము.

58 ఉత్తర ఉఱిమికురిసినను, పాముతఱిమికరచినను తిరుగదు

59 ఉత్తరకార్తె అంత్యము తరువాత వరిదుబ్బులు ఊడ్చరు

60 ఉత్తరకార్తెలో చల్లితే ఊలతగులును

61 ఉత్తరపదును ఉలవలకుఅదును

62 ఉత్తరలోచల్లినపైరు, కత్తిరిలోనఱికినకొయ్య

63 ఉత్తరలోచల్లితే ఊదుకొనితినేదానికిలేదు

64 ఉద్దగిరిగాలివొర్లితే, గుంటల్లోనీళ్ళుండవు

65 ఉప్పుపండ్లు పెక్కుగా పండినచో, ఆ సంవత్సరము వరిపెక్కుగా పండును

66 ఉరిమితే, వానకురియకమానదు

67 ఉరుములు మెఱుపులుచూచి ప్రజలు ఉల్లాసపడుదురు

68 ఉలవలు, మూల, జ్యేష్ఠలో విత్తితే మూడుబిట్టలయినా అవును

69 ఊటయెక్కినమడిలోని, వరి మొక్కలు కుళ్ళిపోవును

70 ఊటనేలయందు ముక్కిఅదునుకాదు

71 ఊడుపు లుద్దంగైసవనట్లు

72 ఊరంతా వడ్లు ఎండబెట్టుకొంటే, నక్క తోక యెండబెట్టుకొన్నదంట

73 ఊరు కాలువ వేసిన మడి, వాకిలు వేసిన పశువు అక్కరకువచ్చును

74 ఊరువిడిచినా, ఉలవఅడుగు విడువకూడదు

75 ఊల వేసినమడిలో నీరుండును

76 ఋతువుననుసరించి పవనములువీచును

77 ఎండిఏదుముపండుటకంటె, ముణిగిముత్తెముపండుటమేలు

78 ఎక్కడ కట్టితేనేమి, మనమందలో యీనితేసరి

79 ఎత్తుపడిన గొడ్డు పులికి జడుస్తుందా

80 ఎద్దంత పొడవు కుప్పయితే, ఏడుపుట్లుచోళ్ళు అవుతుంది

81 ఎద్దుబలము ఏదేబలము

82 ఎద్దు అడుగులో ఏడుగింజలు పడితే పంట పలుచనౌను

83 ఎద్దు దున్నగా పిణుజుఒగర్చినది

84 ఎద్దు ఎండకులాగ, దున్న నీడకులాగ

85 ఎద్దు తన్నునని భయపడి, గుఱ్ఱము చాటునదాగినాడంట

86 ఎద్దునడిగా! గంతకట్టడము

87 ఎరువుంటే, వెఱ్ఱివాడు సేద్యగాడే

88 ఎరువుపెట్టిన చేను, ఏలుబడియైన కోడలు వ్యర్థపోదు

89 ఎఱ్ఱభూమిపంట. ఒకనాటివంటా

90 ఏగిలిచేస్తే, ఏలనివానికైనా పండును

91 ఏగిలి దున్నితే మాలకైనా పండును

92 ఏటా ఒకదూడ ఎందుకు కాదు

93 ఏటేటా చేను ఏములు పండించిన పంటలుపండును

94 ఏట్లో వంకాయలు కాస్తవా అంటే కాస్తవి అన్నాడట

95 ఏడవనేరిస్తే, వ్యవసాయం

96 ఏడు కుఱచలుచూచి, ఎద్దును కొనమన్నాడు

97 ఏతాముపాటకు ఎదురుపాటలేదు

98 ఏలేవానికి ఎద్దుపోతేనేమి? కాచేవానికి కన్నుపోతేనేమి?

99 ఒక్క పిసరంపాదనము పదిమందికి పాలు

100 ఓటికుండలో నగయినగాస్తే, వచ్చేదే సర్వం

101 కంక ఎఱ్ఱనైతే, కన్ను ఎఱ్ఱనౌతుంది

102 కంచే చేను మేస్తే, కాపేమిచేయగలడు

103 కందిపంట పండితే, కఱవు తీరును

104 కట్టకు ఒకకంకి పచ్చదయితే. పుట్టికి ఏదుము తరుగు అగును

105 కట్టెకోలు ఏకాశికి, కట్టెకంప కొట్టుకొస్తుంది

106 కడాపుడివాని కటారిపోటుకంటె, మొదటి నుడివాని ఏకుపోటు
మేలు

107 కత్తుకలిస్తే పొత్తు, కలియకుంటేరోత

108 కన్ను ఎఱ్ఱనైన, మిన్ను ఎఱ్ఱనైన, కాకరమానదు

109 కన్యలో చల్లితే, కనుగుంతలకైనారావు

110 కఱవుకు మామిళ్ళు, కాలానికి నేరేళ్ళు

111 కఱవుమానుప పంట, మిడతలమానుప మంట

112 కఱుపులో బిడ్డల నమ్ముకొన్నట్లు

113 కఱువున కడుపు గాల్చినమ్మినా ఎన్నటికి మఱువను

114 కఱ్ఱలేనివానిని గొఱ్ఱె అయినా కఱుస్తుంది

115 కర్కాటకం బిందిస్తే, కాటకంబాగు

116 కర్కాటకము బింకిస్తే, పర్పాటకము పండును

117 కలివిచెట్లు కాస్తే, కాఱువరి పండును

118 కలివెలు పండితే, కాలము తీరుతుంది

119 కలుపు తీత కూలీలకు తాలుకులు అవసరమన్నట్లు

120 కలుపుతీయనిమడి, దేవుడులేనిగుడి

121 కలుపుతీయనిపైరుకఱ్ఱ, వెలపడదు

122 కిస్తాము కమరు తిరిగినయింట కలవులేదు
123 కసుపే బసవన్న
124 కాచిన చెట్టుకు రాళ్ళ దెబ్బలు
125 కాటిలోపండినవి, కాకులుతిన్నవి
126 కానిమొపల సందైనా కాయదు
127 కాపువచ్చినప్పుడే కలవువచ్చునదంట
128 కాపుజాడ, గొర్రెజాడ
129 కాపువానికి, కందిగింజలకు, సత్యం లేదు
130 కార్తీకం కలకాశా, వైశాఖంపులకాశా
131 కార్తీకమాసములో వర్షము, కర్ణునితో యుద్ధము
132 కార్తీకమాసమునకు కాకులుతొక్కుతవి
133 కార్తీకమాసమున కడవలుకడుగ ప్రొద్దుండదు
134 కార్తీకమాసమునకు కడవరివానలు
135 కార్తీకంతో వానలు కడసారి
136 కార్తెముందు ఉఱిమినా! కార్యముముందుపరిమినా! చెడుతుంది
137 కాలములో విత్తనాలు, కలలోనైనాపోయవలెను
138 కాలమునాంటికందిగింజ, పెద్దలనాంటి పెసరగింజ
139 కాలందన్నితే పెరిగేదిపుచ్చకాయ, మురిగేది గుమ్మడికాయ
140 కాలేకడుపుకు మండేగంజి
141 కాసుగొడ్డుకు రూకబందె
142 కుంచెడుగింజలకు కూలికిపోతే, తూమెడుగింజలు దూడలుతిన్నట్లు
143 కుంచెడుబియ్యం గుమ్మడికాయ
144 కుంటికులాసం, యింటికిమోసం
145 కుంటెద్దురానిదీ, దూలమెత్తరు
146 కుప్పతగులబెట్టి పేలాలువేయించుకతిన్నట్లు

147 కుప్పలోమాణిక్యంవలె ధాన్యమున్నదన్నట్లు

148 కుప్పపీకేదొంగ, పడిలోపరగ పరుగోనేవానిని బెదరించాడంట

149 కుమ్మరఆవములో గచ్చపాదు వేసినట్లు

150 కూతలార్భాటమేగాని, కుప్పలోగింజలు లేవు

151 కూలికివచ్చి, పాలికిమాట్లాడినట్లు

152 కూలికూటికిరాదు. లేకిచేతికిరాదు

153 కూలీలకు గొల్లమధ్యాహ్నమైనదన్నట్లు

154 కొండవాడూ, పంటకొండవాడూ. వంకాయకాల్చుక తిన్నట్లుగానేఉన్నది

155 కొబ్బరిచెట్టుకు, కుడితిమృత్యువు

156 కొఱ్ఱకు నక్క కొఱ్ఱ

157 కొలిచేవాడుగుడ్డి, కొలిపించేవాడుగుడ్డి

158 కొల్లేటిబ్రహ్మాత్య కాపుమీదుగాకొట్టుకపోవాలి

159 కొల్లేటిలోపండేపంటేగాని, చచ్చేదున్నలకులెక్కలేదు

160 క్రొత్తకుండలో జోరీగలాడినట్లు

161 క్రొత్తనీటికి చేపలెదురెక్కినట్లు

162 క్రొత్తనీరువచ్చి పాతనీటినికొట్టుకపోయినట్లు

163 కోటివిద్యలు కొండ్రకులోపలనే

164 కోటివిద్యలునేర్చినా, కొలఅచ్చితేకొలవలెకాదు

165 కోడిఱెక్కలుఆరవేస్తే, గొప్పవర్షంకురుస్తుంది

166 కోతలన్నాళ్లు కోతిబ్రతికినది, నీవూబ్రతికితివి యిప్పుడుబ్రతికినదే బ్రతుకుఅన్నట్లు

167 కోరుగింజలు కొంగులోనికివచ్చునా

168 కోలలేనిపెట్టు, త్రాడులేనికట్టు

169 గడ్డపలుగులుగాలికికొట్టుకొనిపోతుంటే, ఒగుడాకు నాపనిఏమన్నదంట

170 గడ్డపలుగులుమ్రింగి, శొంఠికసాయంత్రాగినట్లు

171 గడ్డగడ్డకు ముంతెడునీళ్ళుత్రాగి, రెడ్డేవ్యవసాయంచేయవలెను

172 గరికమేసినగాడిదచచ్చునుగాని, గరికచిరుర్చుచునేఉండును

173 గాదెకిందనున్న ఎలుక, గాదెకింద్రేబతకాలి

174 గాదెనిండాగింజలువుంటే, కరువునీ, కాలానీ, నాభార్యానుపిల్ల లను నేనేరక్షిస్తానన్నాడట

175 గాలివేసినప్పుడే ఎగరబోసుకోవాలి

176 గాలివచ్చినప్పుడే, తూర్పారపట్టుకోవలెను

177 గింజలుముత్తుముపిట్టలు పన్నిద్దును

178 గుడిపాముకరచినట్లు గంగగోవుపొడిచినట్లు

179 గుడ్డెద్దు చేలో పడ్డట్టు

180 గుద్దులాడినయింట్లో గుప్పెడుగింజలునిలువవు

181 గుమ్మళ్ళుకుళ్ళినవి, ఆవాలుఅల్లినవి

182 గుమ్మడికాయపొయ్యేదారియెఱుగడు ఆవగింజపొయ్యేదారి అట్టే పట్టిచూసాడు

183 గుఱ్ఱానికిముడ్డిఎండితే, ఆరికకసుముతింటుంది

184 గొడారివానివద్ద తోలుకొన్నట్లు

185 గొడ్లకాచేవారిని కొట్టనివాఁడూ, గొఱ్ఱెలకాచేవారిని తిట్టని వాడూ లేఁడు

186 గొడ్డువారుగొడ్డుకేడిస్తె, గొడారివాఁడు తోలుకేడ్చినట్లు

187 గొఱ్ఱెకొవ్వితే గొల్లవానికేలాభము

188 గొఱ్ఱెనుతినేవాఁడుపోతే, బఱ్ఱెనుతినేవాడు వచ్చినట్లు

189 గోధుమలువేస్తె, బాదములుపండునా?

190 గోనెలకంటె గోతాలుమెండు

191 గోరంతఉదకమే, గోతాలుచేయును

192 గోవునుకోసి, చెప్పులుదానంచేసినట్లు

193 గోవులులేనిన్యాళ్ళో గొడ్డుగేదే శ్రీమహాలక్ష్మి

194 గ్రాసములేనికొలువు

195 చంద్ర పరివేషం, వర్ష యోగం

196 చవక దూబర తిండికి కారణము

197 చామలుచల్లి చేనువిడువవలెను

198 చాలులో చాలుదున్ని తే, చేనుచేను కేలవును

199 చావటిముందరికొంప, కదపాపుల్లలకుసరి

200 చింతపండితే జీడిపండదు

201 చిత్త చిత్తగించి, స్వాతిచల్లగజూచి, విశాఖ విసిరికొట్టకుంటే, వీసానికి పుట్టెడు పండుతానన్నదట (జొన్నచేను)

202 చిత్తకార్తెకు, ఉలవచేను, చిత్తుచిత్తుగా నాటుతుంది

203 చిత్త కురిస్తే, చింతలుపండును

204 చిత్తచిత్తము వచ్చినచోట పడును

205 చిత్తజల్లు, స్వాతివాన (విలువగలవి)

206 చిత్తయెండకు పిట్టతల పగులును

207 చిత్తలో చల్లితే, చిట్టెడుకావు

208 చిత్తవాన యేడపడతే, యాడనే

209 చిత్తస్వాతి సందుచినుకులు, చాలినంత వర్షమిచ్చును

210 చిత్తస్వాతులు కురువకుంటే, చీమకుకూడా నాంబ్రం

211 చిత్తస్వాతులు కురియకుంటే, చిగురుటాకులు మాడిపోవున

212 చినుకులకు చెఱువునిండునా?

213 చిన్న పునర్వసు కార్తెలో, చిట్టెడు వడ్లుచల్లితే పుట్టెడువడ్లు పండును

214 చీమలు చెట్లెక్కితే, భూములుపండును

215 చూచినదెల్లా సుంకము, పాసినదెల్లా పంకము

216 చెట్టు చెడేసరికి ముక్కమూలిసింగి బెంగ పుట్టునన్నట్లు

217 చెట్టుపెట్టినవాడు నీళ్ళుపొయ్యండా!

218 చెట్టులేని చేనుం చుట్టములేని ఊరు కష్టము

219 చెట్లు మొండయితే, చేరికల్లో వాన

220 చెడగొట్టి శనగ ఆముదాలు

221 చెడిపున్ని చేసంతా శనగ వేసిన ఫలించునన్నట్లు

222 చెడిన చేను, రాజనాలు పండునా?

223 చెడ్డచేనుకి మూడుమంచెలా?

224 చెడ్డచేనుకి, యింటివద్దు పొంగలా?

225 చెప్పకపోయినా చప్పికొమ్ములయెద్దును కొనుము

226 చెలుకా? బెల్లంపెట్టుమంటే, పెడుతుందా

227 చెలుకుపండితే, కొఱత లేదు

228 చెఱువు ఓడు, ఊరుపాడు

229 చేతిలోలేనిది, చేలోకి ఏలావస్తుంది

230 చేతిలోది, లేతచేలోది ముదరఅన్నట్లు

231 చేనిపంట కొయ్యగానే చెప్తుంది

232 చేనిలోపుట్టిన, బీడుఎక్కడికిపోతుంది

233 చేనికి ఎరువు, మడికిమంద

234 చేనికుదురు, ఆలికుదురు ఉండవలెను

235 చేనిపంట చారెడైనా చాలును

236 చేనుకుగట్టు, ఊరికికట్టు ఉండవలెను

237 చేనుచేసి చెడలేదు, చెడ్డచేసి బ్రతికలేదు

238 చేనులో చేనుకలిసినా, జాగాలోజాగా కలిసినా పోనివ్వరాదు

239 చేలో పత్తిచేలో ఉండగానే, పోలికిమూడుమూళ్ళు, నాకు ఆరు మూళ్ళు, అన్నాడట

240 చేసేది చద్దరోత ఎద్దులేలిసేద్యం

241 జడ్డిగములో మిడతపోత

242 జనుములో పాముపోతే, పాతికసష్టం

243 జీతగాణ్ణి తెచ్చుకొంటే, ఇంటికి ఖామందు అయినాడు

244 తండ్రిసేద్యం, కొడుకు వైద్యం, కూడుమధ్యం

245 తనకులని తవ్వేడు తవ్వుడుఉంటే, ఆకటి వేళకు ఆరగించవచ్చును

246 తనకురాని రాజ్యము పండితేనేమి? పదటకలిస్తేనేమి?

247 తినను పొడిచిన గంగిగోవునయినా పొడిస్తే పాపంలేదు

248 తనపుట్టి పిచ్చుగానుంటే, పొరుగుపందుం పరా కొలిచినాడట

249 తరిఅంటే వరిఅంటారు తరిగొంతుకకుఉరి

250 తల్లినినమ్మినవాడు ధరణినినమ్మినవాడు చెడడు

251 తల్లిపాలు దూడచెప్పుతుంది

252 తల్లినిచూచి పిల్లను, పాడినిచూచిబఱ్ఱెను తీసుకోవాలి

253 తల్లిలేనిపిల్ల, ఉల్లిలేని కూర

254 తాపులగొడ్డుకు రోలడ్డము

255 తాబోతూ బొల్లి యెద్దుకు కుడితి పెట్టినట్లు

256 తిరిపెపు మజ్జిగకు వచ్చి, పాడిబఱ్ఱెను బేరమాడినట్లు

257 తిరిగితే వరిపొలం, తిరగకపోతే అడవిపొలం

258 తీగెకుకాయలుబరువా?

259 త్రుళ్ళేఎద్దే, గోనెమోసేది

260 తువ్వన చేసినఎరువు, బాపనికిపోసిననెయ్యి

261 తూనీగలు ఆడితే, తూమెడువర్షము

262 తూమెడువడ్లు తూర్పార పట్టేటప్పటికి, ఏదుమువడ్లు ఎలుకలు తినిపోయినవి

263 తూర్పుకొట్టు వేస్తే, మక్కిఎద్దు అంకెవేయును

264 తూర్పున ఇంద్రధనుస్సు, దూరాన వాతవర్షము

265 తూర్పున ఇంద్రధనుస్సువస్తే, తుంగమడిలోను, పడమర ఇంద్ర ధనుస్సువస్తే, బండమీఁదను (పశువులను) గట్టవలెను

266 తృణము మేరువ, మేరువ తృణము

267 తెగిన చేను తేమ ఓర్చును

268 తెల్లపూలు పండితే, తెల్లజొన్నలు పండును బలుసు పండితే, పచ్చజొన్నలు పండును

269 తేనె తుట్టపున్నానికి పూత, అమావాస్యకు ఆరగింపు

270 తేరగాడికి ఏమిరా? తెల్లజొన్న నూగు

271 తొలకరిని చెఱువు నిండినా తొలుచూలు కొడుకు పుట్టినా లాభము

272 తొలకరి వానలు, మొలకలకు తల్లి

273 తొలిఏకాదశికి, తొలి తాటిపండు

274 తోఁకవడ్లు పంట, వెన్నుకోఁత నేస్తం

275 దరిద్రుఁడు తలకడగఁబోతే, వడగండ్లవాన వెంబడే వచ్చిందట

276 దక్షిణపుకొమ్ము హెచ్చు ధాన్యపుధర హెచ్చు ఉత్తరపుకొమ్ము హెచ్చు ఉప్పుధర హెచ్చు

277 దాగఁబోయిన చోట, దయ్యాలు పట్టుకొన్నట్లు

278 దీపావళికి దీపమంత చలి

279 దీపావళి వర్షాలు దీపాంతరం దాఁటును

280 దుక్కి ఉంటే, దిక్కు ఉన్నది

281 దుక్కి కొద్ది పంట, బుద్ధి కొద్ది సుఖము

282 దుక్కి గల భూమి, దిక్కు గల మనుజుఁడు చెడడు

283 దుక్కి ఎద్దు దేశాంతరం వెళ్ళినట్లు

284 దుక్కి చలవే చలవ, తల్లి పాలే పాలు

285 దుక్కి దున్నితే, భూమికి శాంతము

286 దున్నకుండాచల్లితే, కొయ్యకుండాపండినది

287 దున్నబోతే దూడలలోకి, మెయ్యబోతే, ఎడ్లలోకి

288 దున్నలాగునకష్టపడి, దొరలాగునతినవలెను

289 దున్నక వేసిన ఆముదాలు, మాదిగకుయిచ్చినఅప్పు, తిరిగిరావు

290 దున్నగలిగితే, మన్నుముట్టవలెను

291 దున్నినపొలానకు తాగినగంజికిసరి

292 దున్నేవాడులెక్కచూస్తే, నాగలికూడామిగులదు

293 దున్నేరోజులలో దేశంమీదపోయి, కోతరోజులలో కొడవలిపట్టి వచ్చినాడట

294 దున్నేవాళ్ళకు లేళ్ళచూపించినట్లు

295 దుబ్బుకాగెడు, వెన్నుమూరెడు, దూసితేదోసెడు, వూదితే ఏమీలేదు

296 దూడపాలు దుత్తకేఆయెను

297 దూడలేనిపాడి, దుఃఖపుపాడి

298 దూడకుడిచినట్టా! దుత్తలోపడ్డట్టా!

299 దూడకుడిస్తేనేగాని! ఆవుచేపదు

300 దూడచస్తేకమ్మలం గేదెచస్తేనిర్మలం

301 దొంగకు చేనుపచ్చిలేదు

302 దొడ్డెడుగొడ్లను దొంగలుతోలుకొనిపోతే, గొడ్డుగేదె శ్రీమహాలక్ష్మి అయిందట

303 దొరలుయిచ్చినపాలుకన్నా, ధరణియిచ్చినపాలుమేలు

304 దోమలుపడితే, చామలుపండును

305 నంగివంగలుమోస్తే, నారికేళాలుదూడలుమేసినవి అన్నాడట

306 నమ్మినానబోస్తే, పులిసిబూరలెల్లిందట

307 నల్లేరుమీద బండిపారినట్లు

308 నారుపోసినవాఁడు నీరుపోయకమానడు

309 నిన్నకుప్పా నేడుఅళ్ళు

310 నిమ్మకు నీరెత్తినట్లు

311 నీపత్తుపణంపాడుగానూ, నావరిపణం కుప్పలుకుప్పలుపెట్టు

312 'నీబర్రెగొడ్డును ఎవరుకాస్తారు చూతాము' అంటే 'నాతిత్తిలోని డబ్బేకాస్తుంది' అన్నాడట

313 నీరు నీరువంక నేపారును

314 నువ్వుకు నూరురోగాలు

315 నువ్వులకు తగిననూనె

316 నూటికినూలుపోగు, కోటికిగోవుతోక

317 నూరుఅయ్యేవరకు నన్నుకాపాడితే, నూరుఅయినవెనక నిన్ను కాపాడుతాను అన్నట్లు

318 నొచ్చిపోయినవాఁడా నువ్వులుచల్లుము

319 పండనినేల పుట్టెడుదున్నడంకంటె, పండేనేల పందుముచాలును

320 పంటపెంటలోనేఉన్నది, పాడిపూరిలోఉన్నది

321 పండేపంట పైరులోనే తెలుస్తుంది

322 పచ్చడమువెడల్పున పదికఱ్ఱలున్నా, పైరుచెఱుపవద్దు

323 పడమటకొఱ్ఱుపడితే, పందిళ్ళమీఁద రాజనాలుపండును

324 పడమటక్రొఱుపడితే, పాడిఆవుఱంకెవేయును

325 పడమటమెఱసినపదిగడియలకు వర్షమువచ్చును

326 పడమటకొరడువేస్తె పాడుగుంటలన్నీనిండును

327 పడుచులసేద్యం పాకానికిరాదు

328 పడమరకుపూరేడుపిట్టంత మేఘమునడిస్తే, పాతాళంబ్రద్దలగు నంత వర్షముకుఱుస్తుంది

329 పడమరమెరిస్తే పందిఅయినానీళ్ళకుదిగదు

330 ప్రత్తికిపదివాళ్ళు, ఆముదాలకు ఆరువాళ్ళు

331 ప్రత్తికి పదివాళ్ళు జొన్నకు ఏడువాళ్ళు

332 పదిమందిగలవాఁడు సంగడైనా సేద్యంచేస్తాడు

333 పదునుతప్పినా! అదునుతప్పినా! పన్నుదండుగ

334 పనిచెయ్యనివాఁడు యింటికిదొంగ. పన్నుయివ్వనివాఁడు దివాణాకు దొంగ

335 పయిబడ్డనాటు, పాఁకబడ్డనీళ్ళుపోతినా!

336 పలకమ్మపున్నానికి (మార్గశిరము) పడమటికొమ్మ పూస్తుంది

337 పలుచనపంట వేడుక, ఒత్తునాపులు వేడుక

338 పలుచనిపైరు పాతరనిండును

339 పల్లముదున్నినవాఁడు, పల్లకియెక్కినవాఁడు సమము

340 పల్లికమ్మగడుస్తె, తల్లిలోకలుస్తాను

341 పశువులకుపాలు నోటిలోఉన్నవి

342 పశువులనుకాచేవాడు, పాటుకులక్కకురాడు

343 పాటిమీఁదవ్యవసాయం, కూటికైనారాదు

344 పాటుకలిగితే కూటికికొదవా?

345 పాటుపడితే భాగ్యముకలుగును

346 పాఁడితో పంటవోపదు

347 పాఁడిపసరము, పసిబిడ్డఒకటి

348 పాఁడిఆవునుదానముచేసి పాలుమాత్రము పితుకుకొన్నట్లు

349 పాన్పుమంచిదిచూచి, పసరమునుకట్టవలెను

350 పాపడము పదిసేద్యాలపెట్టు

351 పాలుచిక్కనయితే, వెన్న వెక్కసము

352 పాలేరుదున్నినవాఁడు, అప్పులపాలు

353 పాలేరువానికి గొడ్లుపోయినను, మారుతల్లికి బిడ్డపోయినను బెంగలేదు

354 పిత్తకే బత్తాసయిస్తే, పోతకాగుస్సను తెచ్చినట్లు

355 పుష్యాన పండి పూసైనా! పొన్నలో సరిపూగకపోవు

356 పుచ్చిన విత్తనాలు. చల్లినా మొలవవు

357 పుట్టెడన్ను వేసినా, పుడమి పండపోదు

358 పుణ్యానిక పుట్టెడు, సే. పిచ్చిపొలానికి సేసలాడినట్లు

359 పునర్వసు పుష్యమికార్తెలు వర్షిస్తే. పూరేడుపిట్ట అడుగైనా తడియదు

360 పుబ్బ రేగినా, బూరె రేగినా నిలువదు

361 పుబ్బ రేగినా, బూరె రేగినా, పారంముట్టుతుంది

362 పుబ్బపుబ్బిబ్బి కురిసినా, గుబ్బచ్చి చెట్టుక్రిందనానదు

363 పుబ్బ కెరలితే, భూతం కెరలినట్లు

364 పుబ్బలో చల్లేదానికంటె, దిబ్బలో పోసేది మేలు

365 పుబ్బలో చల్లేది మబ్బులో మొత్తుకొనేది

366 పుబ్బలో పుట్టెడు చల్లుటకంటె, మఖలో మానెడు, ఆశ్లేషలో అడ్డెడు చల్లుట మేలు

367 పుష్యమాసమునందు పూసలుగ్రుచ్చ ప్రొద్దుండదు

368 పుష్యమాసానికి పూసంత వేసంగి

369 పుష్యమి కురిస్తే, పూరిపిట్టయినా తడియదు

370 పూచినతంగేడు వేసినా కాచినవెంపలి వేసినా, నేనుపండుదును

371 పూచిన పూలెల్లా కాయలయితే, భూమి పట్టడానకు స్థలముండదు

272 పూటకూళ్ళకు వచ్చినవారికి పుట్లధర యెందుకు

374 పూతకుముందే పురుగు పట్టినది

375 పెంటమీఁదపంట, మంటమీఁదవంట

376 పెట్టగల బచ్చలిపాదు కొనగలగేదె మేసిపోయినది

377 పెద్దయింటిబొట్టెఅయినా కావలె, పెద్ద చెఱువునీరుఅయినా కావలె

378 పెన్నలో మాన్యము చెప్పినట్లు

379 పెన్న రావడం వెన్న కరిగేలోపల

380 పెరుగుట విరుగుటకొరకే

381 పెరుగు వడ్లు కలిపినట్లు

382 పెసరకు పైరుగాలి, పసరమునకునోటిగాలి ప్రమాదకరములు

383 పేడలో పొదిగిన ఉల్లిగడ్డ

384 పైరుకు ముదురు పసరమునకు లేత

485 పైపెట్టుగా వర్షించిన పైరు, పగవాని మొగము చూడరాదు

386 పైరుగాలికి ప్రత్తిచెట్టు ఫలించును

387 పైరు పెట్టక చెడిపోవుటకంటె, పైరు పెట్టి చెడిపోవుట మేలు

388 పొట్టలుతినే వానికి ఊసబియ్యమెట్లువచ్చును

389 పొట్ట పయిరుకు పుట్టెడునీరు

390 పొట్ట కరుకులు తిన్నవారికి ఊసబియ్యాలు లేవు

391 పొట్టకు పుట్టెడుతిని, అట్లకు ఆదివారము

392 పొదుగుకోసి పాలుత్రాగినట్టు

393 పొదుగుచింపిన పసరం, పోతును ఈనుతుంది

394 పొరుగూరి చాకిరం, పొరుగూరివ్యవసాయం, తనను తినేవే కాని, తానుతినేవి కావు

395 పొయ్యిఅరిస్తె, బంధువులు కుక్కలుకూస్తె కరువువచ్చును

396 పొల్లుదంచి బియ్యము చేసినట్టు

397 పోలిగాడిచెయ్యి, బొక్కలోపడ్డట్టు

398 పోల్నాటిలో పోకకుపుట్టెడుఅమ్మితే ఆపోకానొరకక పొర్లిపొర్లి యేడ్చినదట

399 బండిఎద్దుఅమ్మినవాని బ్రతుకుబంది

400 బంధువుడవుసరేగాని, పయిరులోచెయ్యిపెట్టవద్దు

401 బలితేనిసమువ్రు, న బలిలేనిసేద్యం [illegible]

402 బరిగపంట. కిరుప్పమూలు (భుక్తికిచాలదు)

403 బత్తు మేధ్యాన్నితిన్నా! పాలుచెడునా?

404 బత్తెన స్తె, [illegible]

405 బత్తెమూటవద్దా, [illegible]పాలవాడివద్దా ఉండరాదు

406 బలుసలుపండితే. పల్లసంపాదు

407 బలుసుపండితే, గొలుసులువానెనుండును

408 బాపనసేద్యం, బడుగులనష్టం, కాపులచనును కాసులనష్టం

409 బాపనసేద్యం, శాల్లవైద్యంబకటె

410 బాపనసేద్యము భత్యముచేటు

411 బాపలుతప్పినా. వేనలుతప్పవు

412 బాపళ్ళవ్యవసాయం, కాపులసమారాధన

413 బావిక్రిందనుప్పి బ్రతికినవాడు. చేనిక్రిందదున్ని చెడినవాడు లేడు

414 బీడునగురసినవర్షము, అడివినిగాచిన వెన్నెల

415 బురదలోబుక్కడమువంటివాడు

416 బోడెద్దుకు పోట్లుచెప్పడము

417 బోడెద్దుకు పోట్లునేర్పినట్లు

418 బోదనముకొట్టితే, రాజనముపండును

419 బ్రాహ్మణుడు ఒంటిపూటపడ్డా, పసరము ఒంటిపూటపడ్డా మానెడు

420 భరణికార్తెలోజల్లినను చేనుకాయకు చిప్పెడుపండును

421 భరణికురిస్తే, ధరణిపండును

422 భూమికివానమేలా అంటే మేలేఅన్నట్లు

423 మంచికాలానికిమామిళ్ళు, చెడుకాలానికిచింతలు

424 మంచివానికొకమాట, మంచిగొడ్డుకొకదెబ్బ

425 మందిఎక్కువైతే మజ్జిగ పలచన

426 మఖపుబ్బలువరపయితే, మహత్తైన క్షామం

427 మఖలోపుట్టి, పుబ్బలోపోయినాడు

428 మఖఉరిమితే మదురుమీఁద క్రఱ్ఱ యినా పండును

429 మఖకు వానికంప చెట్టయితే, కార్తీకమునకు నేరేడంత గుమ్మడి
కాయ కాచును

430 మఖలోమానెడుచల్లుటకంటె, ఆశ్లేషలో అద్దెడుచల్లుటమేలు

431 మట్టిగడ్డలోకప్పకూస్తే, ఒకి క్షామముకుసర్షం

432 మడికిగట్టు, ఇంటికిగుట్టు మంచిది

433 మడిమున్నిమహారాజైనవాఁడు, చేనుమున్ని చెడినవాఁడు లేదు

434 మడినిబడ్డనీరు, పైనిబడ్డదెబ్బపోనేరవు

435 మడిబీద, రైతుబీద

436 మదురవార మడియైనాకావలె, మాటకారిసంగడైనా కావలెను

437 మనిషికి వున్నది పుష్టి, పసరానికి తిన్నది పుష్టి

438 మన్నుమగ్గితే మూలనికైనా పైరగును

439 మన్ను వెళ్ళకుండా దున్నితే, వెన్ను వెళ్ళకుండా పండును

440 మలుగులు క్రుంగితే మాపటికి ఈనుతుంది

441 మల్లెపట్టిన చేనివలె

442 నాగిలి మన్నితే, మూలనికైనాపైరగును

443 మాఘమాసపువాన, మొగుడు లేనిచాన

444 మాఘమాసపుచలి, మంటలోబడ్డాతీరదు

445 మాఘమాసములో మ్రాకులుసైతము వణకును

446 మామిడిమగ్గితే సజ్జలుపండును

447 మామిళ్ళకు మంచు చెఱుపు

448 మామిళ్ళు కాస్తే మశూచికముమెండు

449 మార్గశిరములో మాట్లాడటానికి ప్రొద్దుండదు

450 మార్గశిరమాసము మహత్తైన చలి

451 మాలపున్నమ, ముందర మాదిగైనా చల్లడు

452 మిథునంలో మొక్క.. మీసకట్టున పుట్టినకొడుకు

453 మిన్ను ఎర్రనైనా? కన్ను ఎర్రనైనా [illegible]మానదు

454 మీగొడ్డుకు ఇంత తినుచు అంటే, మీబిడ్డకు యిన్నిపాలు అన్నాడట

455 ముండపెంచినబిడ్డ, ముగదాడులేని ఎద్దుతో సమానము

456 ముదికొమ్మ వంగదు

457 ముసురున వేసినపైరు, మునుమున పుట్టినకొడుకు

458 మూలకార్తెకు వరి, మూలకుచేరుతుంది

459 మూలకురిస్తే, ముంగారుపాడు

460 మూలముంచును, జ్యేష్ఠ తేల్చును (వర్షము)

461 మూలలోచల్లిన ఉలవలు, మూడుకాయలు, ఆరుపువ్వులుగా పండును

462 మృగశిరకు ముంగిళ్ళు చల్లబడును

463 మృగశిర కురిస్తే ముందుగా పండునన్నట్లు

464 మృగశిరకురిస్తే, ముసలిఎద్దు అంకెవేయును

465 మృగశిర వర్షిస్తే, మఖ గర్జించును

466 మృగశిరలో పైరు, మీసకట్టున పుట్టినకొడుకుమేలు

467 మెట్టను మాత్ర, పల్లానికిభార్య

468 మొదటమానెడు దూడిచస్తె, దుత్తెడు

469 మొదలేమన్ను, కరువువస్తె గడ్డలు

470 మెయిలునునమ్మి, చెఱువు తెగగొట్టినట్లు

471 రెండుఆవులపాలు త్రాగినదూడ

472 రెండేండ్లఎండు, మూఁడేండ్ల మురుగుఉండదు

473 రేవతివర్షం, సర్వసస్యములకు రమణీయము

474 రోహిణి ఎండకు రోళ్ళుపగులును

475 వంశమెఱిఁగి వనితను, వన్నెఱిఁగి పశువును కొనవలెను

476 వట్టిగొడ్డుకు అరుపులెక్కువ వానలేని మబ్బుకు ఉరుములెక్కువ

477 వడ్లగింజలలో బియ్యపుగింజ

478 వడ్లగాదిలో పందికొక్కునుపెట్టినట్లు

479 వడ్లతోకూడా దాగలఎండవలసివచ్చినది

480 వడ్లుగొడ్లుఉన్నవానిదే వ్యవసాయం

481 వడ్లుమూళ్యం పిచ్చుకలుఅర్ధం

482 వరికిఒకవానా, వూదకుఒకవానా?

483 వరికివాక, దొరకుమూక అవసరం

484 వరిచేనుకు పాలచవ్రుడునేలమంచిది

485 వరిచేనుకు పొట్టకు పుట్టెడునీరుండవలెను

486 వరిచేనుకు నీరుతగ్గినచో, మూననెట్టుఅన్నట్టు

487 వఱుపుకుమెఱుపులు, వట్టిగొడ్డుకార్పులుమెండు

488 వానఉంటేకఱవు, పెనిమిటిఉంటే పేదతనములేదు

489 వానరాకడ, ప్రాణముపోకడ తెలియదు

490 వానలకుమఖకార్తె, శ్వానములకుచిత్తకార్తె

491 వానలుకురిస్తే వాతలుమానునా? బిడ్డలుకంటే రంకులుమానునా?

492 వానలుకురుస్తుంటవి. కప్పలుఅరుస్తుంటవి

493 వానలేని వట్టిపిడుగు

494 విత్తనముఒకటివేస్తే, మొక్కఒకటి మొలుచునా?

495 విత్తనాలకుపోయినరెడ్డి వోదలెత్తగావచ్చినాడు

496 విత్తుకన్న క్షేత్రంమెఱుగు

497 విశాఖవర్షం, దున్నలకు, మాదిగలకు, ఆముదాలకుబలము

498 వెయ్యిపుట్లవడ్లకు. ఒకచిలుకపురుగుచాలును

499 వెయ్యిలప్పులుగలవానికి ఒకకోసన్నకొనిపోతేనేమి

500 వెలిపొలమును. వెధవపిల్లను విడువకూడదు

501 వెల్లకిపారిలోఎద్దునూ. పడమారిలోపశువునూ. ఇవ్వకూడదు

502 వేపసిరి ఎగుమ్రుకసమానము

503 వేపచాలాకాస్తే, ఊసూలికములుమెండు

504 వేర్లలోవెంపలి, కాయలతోకానుగలువేస్తే పండును

505 వేలుకువేలు ఎడము

506 వైరికిగాని వడ్లుమెదగవు

507 శనివారంవాన శనివారమేవిడుచును

508 శివరాత్రికి జీడికాయ, ఉగాదికిఊరగాయ

509 శివరాత్రికి శివశివాఅంటూ పోతుందిచలి

510 సంసారిబీద, భూమిబీద

511 స్వాతికురిస్తే, భీతికలుగును

512 స్వాతిచల్లగాజూచి. విశాఖలోఒకయిసురు విసరితే, మొదలుతిన్ని
నచో, ఏకుంగింజలు రాలును నన్నాదంట (జొన్నచేను)

513 స్వాతివానకు ముత్యపుచిప్పలెగురు చూచినట్లు

514 హస్త ఆదివారమువస్తే చచ్చినంతవర్షము

515 హస్తకార్తెలో చల్లితే, అచ్చింతలకైనారావు

516 హస్తకు ఆదిపంట. చిత్తకు చిరినంట

517 హస్తచిత్తలు నలుపైతే, అందరిసేద్యంవకటే

518 హస్తచూచి అంచదరముపోదాము

519 హస్తపోయిన ఆరుదినాలకు. అడుగకుండావిత్తు

520 హస్తలో ఆకు అల్లాడితే, చిత్తలో చినుకులేదు

521 హస్తకు ఆరుపాళ్ళు, చిత్తకు మూండుపాళ్ళు

522 క్షేత్రమెఱిఁగి విత్తనము, పాత్రమెఱిఁగిదానము

అనుబంధము

523 "అంబటియేరు వచ్చింది అత్తగారూ!" అంటే "కొలబుర్ర నా చేతిలో ఉన్నది కోడలా!" అన్నదట

524 అదును గానపుడు పదునైతే నేమిప్రయోజనము

525 "ఆగిసెప లేసినది అత్తగారూ!" అంటే "పురిసెడు వెనక్కి తియ్యవే కోడలా" అన్నదట

526 ఆలిమొగుడుకలహాం, ఆరికకూడు వండినంతసేపు

527 ఆళ్ళు క్రొత్తవైతే! తిరుగళ్ళు క్రొత్తవా

528 ఆవగింజఅట్టేదాచి, గుమ్మడికాయ గుల్లకాసుగా ఎంచేవాడు

529 ఆవాలు శుద్ధ చేసినట్లు

530 ఆవులసాధుత్వమూ, బ్రాహ్మణులపేదరికం లేదు

531 ఆవుపాడి ఎన్నాళ్లు? ఐశ్వర్యము ఎన్నాళ్లు? బఱ్ఱెపాడి ఎన్నాళ్ళు? భాగ్యము ఎన్నాళ్ళు?

532 ఈనగాచి నక్కలపాలుచేసినట్లు

533 ఉండనిస్తే, పండుతుంది, ఊడతీస్తే ఎండుతుంది

534 ఉడకకే, ఉడకకే ఓఉల్లిగడ్డా! నీవెంతఉడికిన నీకంపుపోదు

535 'ఉడకవేకూడా ఉగాదిదాకా!' అంటే 'నాకేమిపనిలేదు ఏరువాకదాకా' అన్నట్లు

536 ఉమ్మడిగొఱ్ఱె పుచ్చిచచ్చిందట

537 ఉంగ్రాళ్లు పిండివంటాకాదు, ఊదధాన్యమూకాదు

538 ఊడుపు ఉద్దరైనట్లు

539 ఊదకూడు ఎన్నాళ్ళు? ఉద్యోగం ఎన్నాళ్ళు

540 ఊదనేలలయందు పంటఫలించదు

541 ఊరంతాఉల్లి, నీకెందుకేతల్లి

542 ఉల్లి పది తల్లులపెట్టు

543 ఉల్లి ఉంటే, మళ్ళీవంటలక్కా

544 ఉల్లిముట్టనిది వాసనరాదు

545 ఎంచివేస్తే, ఆరిగతరుగునా

546 ఎండబడితే; వుండబడుతుంది, ఉండబడితే; పంటపడుతుంది, వంటబడితే; తిండబడుతుంది, తిండబడితే; పండబడుతుంది

547 ఎక్కడయినాబావ! అనవచ్చునుగాని, వంగతోటలో బావఅన రాదు

548 ఎక్కమంటే ఎద్దుకుకోపం, దిగమంటే కుంటివానికికోపము

549 ఎక్కువవెలపెట్టి గుడ్డను, తక్కువవెలపెట్టి గొడ్డును కొనరాదు

550 ఎద్దుపుండు కాకికినొప్పా

551 ఎద్దుమోసినంత, గోనెపట్టినంత

552 ఎద్దులవెంబడే తాళ్ళు

553 ఎనుబోతుమీంద వాన కురిసినట్లు

554 ఎరుగనిఊళ్ళో ఎమ్మెలుచేస్తె, ఏకులునీమొగుడు వడుకుతాడా

555 ఏటి-ఈతకు లంకమేతకుసరి

556 ఏటివడ్డు చేను మాటిమాటికిసరి

557 కత్తిమీందసాము కానివానికైనా తగదు

558 కరువులో అధికమాసం

559 కఱ్ఱుమన్నఅయితే కాపుబ్రతుకు

560 కలిగినయ్యగాదెతీసేటప్పటికి, పేదయ్యకు ప్రాణంపోతుంది

561 కలిగినోరు గాదెతీసేటప్పటికి, లేనివారికిప్రాణాలుపోతాయి

562 కాటికిపోయినా కరణాన్నినమ్మరాదు

563 కానివేళకు కందులుగుగ్గిళ్ళయినట్లు

564 కాపుకష్టము భూపతిసంపద

565 కాపులచదువు కాసులనష్టము

566 కాలమెఱింగి దున్నుము

567 కూటికి గింజలు లేక, కొరముల్లు లేక సేద్యము చేసేది చెడ్డరోత

568 కృషితో నాస్తి దుర్భిక్షం, జపతో నాస్తి పాతకం

569 స్వామిమిత్రకృషస్య, విత్తైరనుస్య, బహుమాన్యమానా

570 గడ్డగడ్డకు పుట్టెడునీళ్ళు

571 చద్ది వేళ సయనం, ఒంటియెద్దు సేద్యం

572 చేసినంత వారికి చేసినంత మహాదేవ

573 తడిసి ముప్పందుం అయింది

574 తొత్తువలె పాటుపడి, దొరవలె తినవలెను

575 దంపినమ్మకు బొక్కిందే కూలి

576 పందుంతిన్నను పరగడుపే, ఏదుంతిన్నను ఏకాశియే

577 పొలమునకు చెఱువు, నీరు ఆవశ్యకము

578 భరణి ఎండలకు బండలు పగులును

579 మన్నును నమ్మి, దున్నినవాఁడు మన్నీఁడు

580 మూలమురుగ కురియును, జ్యేష్ఠ చెడకురియును

581 ముంతెడు పాలకు ముత్యమంత వెన్న

582 రాళ్ళచేనికి గుంటక తోలినట్లు

583 రూక లేనివాడు పోక జేయలేడు

584 రైతు లెక్క చూస్తే, నాగలికూడా మిగులదు

585 రోలుకఱ్ఱు ఎఱుగదు

586 రోహిణిలో విత్తనములు రోళ్ళునిండనిపంట

587 లంకమేతకు గోదావరి యీతకుసరి

588 వట్టిగొడ్డుకు అరుపులు మెండు, వరపుచేటికి మెఱుపులు మెండు

589 వట్టింటికి పోచిల్లు చల్లినట్లు

590 వానతో కఱవు లేదు, మెనిమిటితో దరిద్రము లేదు

591 వానలకు ఋతువు ముఖ— శ్వానములకు ఋతువు చిత్త
592 విశాఖను చూచి విడువర కొంప
593 విశాఖవర్షం, వ్యాధులకు హర్షం
594 విత్తనములుమళ్ళితే వ్యవసాయంమానరాదు
595 వృష్టికిప్రమాణం ఉత్తరహస్తలు
596 వేళ తెలిసి విత్తుము
597 వేళ్ళతో వెంపలి వేయుము, కాయలతో కానుగ వేయుము
598 సముద్రానకుపటికుసరి
599 సాగుబడి జేయగలిగిన భూమినేకృషికుడు
600 స్వాతివానకు ముత్యపుచిప్పలు
601 క్షేమముకోరినవాడు సేద్యము జేయును

వ్యవసాయ ముహూర్త దర్పణము

వ్యవసాయ సామెతలు

సంపూర్ణము

శ్రీ ఎల్. వి. ప్రెస్, మదరాసు-1—1956